



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 3 జూన్ 2025 పేజీలు 17


ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడానికి

# శక్తివంచన లేకుండా కృషి చేస్తాను

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం : శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ( జూన్ 02 )** ప్రజా సంక్షేమ కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ సభాపతి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మిగతా 3లో

# వంద రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి

-మున్సిపల్ అభివృద్ధికి అధిక నిధులు -ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 2): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం 100 రోజుల ప్రణాళికను రూపొందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య నాయకులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి ర్యాలీ నిర్వహించి చేవెళ్ల గుండం వరకు చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఎంతోమంది త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డుల్లో వార్డు కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అందరి భాగస్వామ్యం చేస్తూ 100రోజుల ప్రణాళికను పూర్తి చేయాలని తెలిపారు. గత ప్రభుత్వంలో మాజీమంత్రి హరీష్‌రావు సహకారంతో రూ.35లక్షలతో పుష్కరిణీ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మిగతా 2లో

# ఆ నాయకుల మధ్య కోల్డ్‌వార్...!

- ఎమ్మెల్యే సాక్షిగా బాహాబాహి
- ఆవిర్భావ వేడుకల్లో మాటల యుద్ధం
- మాజీ జెడ్పిటిసి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి తీరుపై సర్వత్రా చర్చ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 02): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల వేల షాద్‌నగర్ కాంగ్రెస్ నాయకుల మధ్య మాటల యుద్ధం చెలరేగింది. ఏకంగా స్థానిక ఎమ్మెల్యే, అధికారుల ఎదురుగానే వారిద్దరూ ఒకరినుద్దేశించి మరొకరు రుసరుసలాడుకున్నారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు కీలక నాయకులు భ హిరంగ విమర్శలు చేసుకోవడాన్ని చూసిన అక్కడి వారంతా ఇక్కడ ఇదేమి తంతని వాపోయారు. సోమవారం జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనడానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్డీవో కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ఉద్యమకారులను, ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్ట్‌లను సన్మానించేందుకు మిగతా 2లో

తెలంగాణ రాష్ట్రాన్ని సుసంపన్నంగా నిలిపేందుకు

# సీఎం రేవంత్ కృషి : పట్నం మహేందర్ రెడ్డి

- మేడ్చల్ కలెక్టరేట్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు
- జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి
- అమరవీరులకు ఘన నివాళి



కీసరలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న మహేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్, 02):** తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చీఫ్ విప్,రాష్ట్ర శాసనమండలి సభ్యులు డా.పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మిగతా 3లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
3 జూన్ 2025

### కలెక్టరేట్‌లో సబ్‌స్టేషన్ నిర్మించే ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్.ఈ



రంగారెడ్డి జిల్లా మేజర్‌న్యూస్ ప్రతినిధి (జూన్ 02): విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చు తగ్గుల నియంత్రణ, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం కొంగరకలాన్‌లోని జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కొత్తగా 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మించనున్నట్లు సరూర్‌నగర్ ఎస్.ఈ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన సబ్‌స్టేషన్ కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి చేసి, సరఫరాను మెరుగుపర్చనున్నట్లు తెలిపారు. ఎస్.ఈ వెంట ఇబ్రహీంపట్నం డీఈ, ఏడీఈ, ఏఈ తదితరులు ఉన్నారు.

## పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 2)ః పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ సిబ్బంది అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని 12వ వార్డు పుప్పాలగూడ స్మశానవాటిక సంపు నిర్మాణము, తీర్మాణము చేసిన మిగులు పనులను తొందరగా పూర్తి చేసి ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తేవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, కార్యనిర్వహక అధ్యక్షులు కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు, లక్ష్మీనారాయణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుని భౌతికకాయానికి నివాళలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 02): కందుకూరు మండలం కటికపల్లి గ్రామానికి చెందిన మండల బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఉసర్పంచ్ బుడ్డోళ్ల దేవేందర్ గౌడ్ సోమవారం ఉదయం గుండె పోటుతో అకాల మరణం పొందారు. విషయం తెలుసు కున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, పల్లె కృష్ణ గౌడ్, జిట్ట రాజేందర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మంద పాండు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని భౌతికకాయానికి నివాళ్లర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేవేందర్ గౌడ్ హఠాన్మరణం పార్టీకి తీరని లోటని, ఆయన పార్టీ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేశారని అన్నారు. ఆ భగవంతుడు ఆయన కుటుంబానికి మనోధైర్యం కలిగించాలన్నారు. నివాళ్లర్పించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు సాధ మల్లారెడ్డి, గౌర ప్రభాకర్, జిల్లా నాయకులు కొంతం జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, కళ్లెం సుధాకర్‌రెడ్డి, బొక్క సత్యనారాయణరెడ్డి, కర్నాటి బాబు గౌడ్, బాల్‌రాజ్ యాదవ్, మేకం శ్రీకాంత్, సురసాని భూమిరెడ్డి, చెన్నారెడ్డి, రఘునందన్, గణేష్, శ్రీశైలం, మహేందర్ గౌడ్, సాయి, నరేందర్, శ్రీనివాస్ చారీ, లింగం యాదవ్, నర్సింహ, అశోక్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలను స్మరించుకోవాలి

### మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణ నాయక్



మహే శ్వరం, మేజర్ న్యూస్ (జూన్2): స్వరాష్ట్ర సాధనలో ప్రాణాలు కోల్పుయిన త్యాగాలను స్మరించుకోవాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణ నాయక్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యమకారులను గుర్తుంచి గౌరవించిదని అన్నారు. అనంతరం రైతులకు వరి విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,ఏడిఏ సుధారాణి,ఏఓ నాగామణి , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, రఘుపతి,కూన యాదయ్య, సుభాష్, లాజర్,జగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అందించాలి

### టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



రంగారెడ్డి ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 02): అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యా సంస్థ ఫీజలో 50 శాతం రాయితీ కల్పించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. సోమవారం టిడబ్ల్యూజెఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు, సీనియర్ జర్నలిస్టులు రఘుపతి, గణేశ్, సురేశ్, శ్రీనివాస్ చారి, శ్రీశైలం, చంద్రశేఖర్ తదితరులు జిల్లా కలక్టర్ నారాయణరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. జర్నలిస్టులు ఆర్దికంగా వెనకబడి ఉండటంతో తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించలేక పోతున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ అందించాలని కలక్టర్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. వెంటనే ఇందుకు సంబందించిన సర్క్యులర్‌ను సంబందిత అధికారులకు జారీ చేస్తామని కలక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 02):ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అని రాష్ట్ర తెలంగాణ చేనేత విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మసన రవికుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ, చేనేత విభాగం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సంగిశెట్టి జగదీష్, గ్రేటర్ హైదరాబాద్ మాజీ మహిళా అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి, తెలంగాణ స్టేట్ వార్ రూమ్ ఇన్చార్జ్ జక్క అనిత, గ్రేటర్ హైదరాబాద్ చేనేత అధ్యక్షులు నరేందర్, కరుణ శ్రీ, భోగ జగదీష్, తాటి ఎల్లయ్య, కోనంపేట్ నర్సింగరావు, చేనేత విభాగం నాయకులు తదితరులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్నారు.

### పుట్టబోయే బిడ్డ ఆరోగ్య ఎదుగుదలకు ఉప్పల ట్రస్ట్ మెడికల్ కిట్లు దోహదం

### – బిఆర్ఎస్ సుద్ధపల్లి అధ్యక్షులు కొప్పుల శివకుమార్ గౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 02): పుట్టబోయే బిడ్డ ఆరోగ్య ఎదుగులను కాంక్షించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ , తలకొండపల్లి మాజీ జడ్.పి.టి.సి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా గర్భిణీలకు ఉచితంగా మెడికల్ కిట్లు పంపిణి చేస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి సుద్ధపల్లి గ్రామకమిటి అధ్యక్షులు కొప్పుల శివకుమార్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమకూర్చిన మెడికల్ కిట్లను సోమవారం గ్రామానికి చెందిన గర్భిణీలైన గ్యార ప్రియాంక, కొప్పుల భాగ్య, నల్లవెల్లి ఉమా రాణి, నాగమల్ల రాధిక, ఐలబోయిన మంజుల, గ్యార నందిని, మారోజు మౌనికలకు స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి శివకుమార్ గౌడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా గర్భిణీలు, వారి కుటుంబీకులు ఉప్పల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గ్యార వెంకటయ్య, మాజీ వైస్ ఎంపీపీ రామస్వామి, బిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు పందుల శ్రీకాంత్ గౌడ్, గ్రామస్థులు, నాయకులు కొప్పుల శ్రీరాములు గౌడ్, కొప్పుల యాదయ్య గౌడ్, ఐలబోయిన బకయ్య, మోత్కూర్ సంజీవ, అంగన్ వాడీ టీచర్ విద్యా వతి, ఆశావర్కర్లు యాదమ్మ, మమత పాల్గొన్నారు.

# ఆ నాయకుల మధ్య కోల్డ్‌వార్...!

***మొదటిపేజీ తరువాయి...*** షాద్‌నగర్ ఆర్డీవో ఎన్ఆర్ సరిత ముందుకు వచ్చారు. ఫరూఖ్‌నగర్ మండలం మదురాపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి వెంకట్రాంరెడ్డిని సన్మానించిన తరువాత ఉద్యమ కారులను పిలిచే క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ తన అభిప్రాయాన్ని అందరి ముందు భ హిరంగ పరిచాడు. కేవలం బీఆర్ఎస్ పార్టీల నుండి వచ్చిన వారే కాదు కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు కూడా ఉద్యమంలో పాల్గొన్నారనే విషయం గుర్తుచేశారు. అంతే ఒక్కసారిగా అక్కడ వాతావరణం వేడెక్కింది. మాజీ జెడ్పిటిసి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎదురుగానే అధికారులు చూస్తుండగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, చెంది తిరుపతి రెడ్డి, రఘు, జాంగారి రవి తదితర నాయకులు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా నువ్వా..? నేనా ...? అనే విదంగా వారి వ్యవహార శైలి చోటుచేసుకుంది. ఈ వ్యవహారాన్ని గమనించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర అసహనానికి గుర య్యారు. నోరుందిగా అని బజారున పడి స్వేచ్చను పక్కదారి పట్టించడం మంచిది కాదన్నారు. ఇక్కడ మాట్లాడే సమయం, సందర్భం కాదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు.

కోల్డ్ వార్ ప్రారంభ మయ్యిందా.......?

ఫరూఖ్‌నగర్ మండల మాజీ జెడ్పిటిసి వెంకట్రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగ్రాతి బాల్‌రాజ్ గౌడ్ ఇద్దరిదీ ఫరూఖ్‌నగర్ మండలంలోని మధురాపూర్ గ్రామమే. సోమవారం ఆర్డీవో కార్యాలయం సాక్షిగా చోటుచేసుకున్న ఘటనతో ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు నాయకుల మధ్య రాజకీయంగా కోల్డ్ వార్ ప్రారంభమయ్యిందా అనే అంశంపై చర్చ సాగుతుంది. గత ప్రాదేశిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఫరూఖ్‌నగర్ మండల జెడ్పిటిసి అభ్యర్థిగా పోటీచేయగా కాంగ్రెస్ పార్టీ నుండి జెడ్పిటిసి అభ్యర్థిగా బాల్‌రాజ్ గౌడ్ పోటీ చేశారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు బలమైన అభ్యర్థులు రెండు ప్రధాన పార్టీల తరపున ఎన్నికల్లో పోటీచేయడంతో ఆ ఎన్నికలు చాలా రసవత్తరంగా జరిగాయనే చేప్పవచ్చు. చివరగా వెలువడిన తుది ఫలితాల్లో అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి అయిన బాల్‌రాజ్‌గౌడ్ పై స్వల్ప మెజారిటీతో విజయం సాదించాడు. కొంత కాలం తరువాత అసెంబ్లీ ఎన్నికల సమయంలో జెడ్పిటిసిగా ఉన్న వెంకట్‌రాంరెడ్డి ఎమ్మెల్యే శంకర్‌కు మద్దతిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. అప్పటి నుండి బాల్‌రాజ్ గౌడ్, వెంకట్‌రాంరెడ్డిలు ఇద్దరు కలిసి కాంగ్రెస్ బలోపేతానికి పని చేశారు. ఇదిలా ఉండగా మరోసారి ప్రాదేశిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిగా పోటీ చేసేందుకు మధురాపూర్ గ్రామానికి చెందిన ఇరువురు నాయకులు ఆసక్తి చూపుతుండటంతో వారి మధ్య కోల్డ్ వార్ ప్రారంబమయ్యిందనే పుకార్లు శికార్లు చేస్తున్నాయి. తెలంగాణ ఆవిర్భావ వేడుకల వేళ జరిగిన సంఘటనతో బయట వినిపించే పుకార్లు నిజమేననే సంకేతాలు అందుతున్నాయని చెప్పవచ్చు.

# వంద రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి



***మొదటిపేజీ తరువాయి...*** మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో గుడిమల్కాపూర్ మార్కెట్‌ను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు, రెవెన్యూ అధికారులు తొందరగా స్థలం కేటాయించాలన్నారు. 5మండలాల్లో 5వేల మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మించడం జరిగిందన్నారు. మున్సిపల్ అభివృద్ధికి అర్బన్ ఫారెస్టు, హెచ్‌ఎండీఏ నుంచి నిధులు వస్తాయన్నారు. మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అధిక నిధులు వస్తాయని, మున్సిపల్‌ను అభివృద్ధి చేసుకుందామన్నారు. మున్సిపల్ పరిధిలో పార్కులు అభివృద్ధి చేసుకోవాలని, ప్రతి వార్డులో పచ్చదానం పరిశుభ్రత పాటించాలన్నారు. చేవెళ్ల మున్సిపల్ చైర్మెన్‌పై అపోహాలు పెట్టుకోవద్దని, ఎవరికి అవకాశం ఉంటే వారే చైర్మెన్ అవుతారన్నారు. వంద రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేస్తూ గ్రామాలను అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కార్మికులను శాలువలు, పూలమాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసి రైతులకు వరి విత్తనాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ కృష్ణయ్య, తెలంగాణ రాష్ట్ర పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, మాజీ సర్పంచులు వెంకటేశంగుప్తా, జహంగీర్, మోహన్‌రెడ్డి, సామ మాణిక్యరెడ్డి, సీనియర్ నాయకులు బల్వంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, ఏఎంసీ డైరెక్టర్ జనార్దన్, మల్లేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను



మొదటిపేజీ తరువాయి... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఈ సంవత్సరన్నర కాలంలో అనేక ప్రతిష్టాత్మక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధిని సాధిస్తూ తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశం మరియు ప్రపంచ స్థాయిలో అగ్ర స్థానంలో నిలిపేందుకు తెలంగాణ రైజింగ్-2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాలలో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారన్నారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్‌లో నాలుగు కీలక అంశాల్లో సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవడం జరిగిందని, ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందిని, అందుకే రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డల ను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఆయన తెలిపారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళల సరత్వోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలూ తీసుకొంటోందని, మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు ప్రభుత్వం 'ఇందిరా మహిళా శక్తి మిషన్' పాలసీని ఆవిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని, వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రాష్ట్రంలో 21వేల కోట్ల రూపాయలకు పైగా వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిందని, మన జిల్లాలో ఇప్పటి వరకు 20 కోట్ల 37 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మొదటిగా మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం వల్ల రాష్ట్రంలో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా, ఎన్నిసార్లయినా ఉచితంగా ప్రయాణించడం ద్వారా కోట్లాది రూపాయలు ఆదా చేయగలుగుతున్నారని ఆయన అన్నారు. మన జిల్లాలో ఉచిత ప్రయాణం ద్వారా 3 కోట్ల 19 లక్షల రూపాయలను మహిళలు ఆదా చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, రైతు భరోసా కింద రాష్ట్రంలో రైతులకు చెల్లించవలసిన 7,500 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలో జమచేశామని, మన జిల్లాలో 2 లక్షల 26 వేల 253 మంది రైతులకు 213 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమచేశామని ఆయన తెలిపారు.

సన్న రకం వరి ధాన్యం సాగుకు రైతులను ప్రోత్సహించేందుకు సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ను అందిస్తున్నామని దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం చేకూరడంతో పాటు, రాష్ట్రంలో సన్నధాన్యం దిగుబడి కూడా భారీగా పెరిగిందదని తెలిపారు. రాష్ట్రంలో మే 15వ తేదీనాటికి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని,మన జిల్లాలో 64 వేల 437 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 104 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసాము. సన్న ధాన్యానికి బోనస్ గా ఎకరానికి 500 రూపాయల చొప్పున 49,680 క్వింటాలకు గాను 2 కోట్ల 48 లక్షల రూపాయలు రైతుల ఖాతాలలో జమచేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ రంగంలో కీలకంగా మారిన భూమి లేని వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' ద్వారా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. మన జిల్లాలో 19 వేల 888 లబ్ది దారులకు మొదటి విడతగా 11 కోట్ల 93 లక్షల రూపాయలను వారి ఖాతాలో జమ చేసామని తెలిపారు.సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సయితం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోంది. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని పారదర్శకంగా కులగణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించామని, అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి బారీగా పెట్టుబడులు సాధించామన్నారు. హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు చేపట్టి ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు హెచ్చిస్తూ నిర్ణయం తీసుకుని దీంతోపాటుగా తీవ్రమైన అనారోగ్యాలు నయం చేయడానికి, అవసరమైన శ్రస్త్ర చికిత్సలు, ప్రత్యేక చికిత్సలు అందించడానికి వీలుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద కొత్తగా 163 మెడికల్ ప్రోసీజర్లను చేర్చారు.

మన జిల్లాలో 15 వేల 188 మందికి శస్త్ర చికిత్సలు అందించగా ఇందుకు గాను 41 కోట్ల 65 లక్షల రూపాయలు ఖర్చు చేసామని తెలిపారు. అర్హులైన పేదలందరికీ గౌరవప్రదమైన జీవితాన్ని అందించే ఉద్దేశ్యంతో చేపట్టిన చేయూత పెన్షన్లలో భాగంగా మన జిల్లాలో 1,07,525 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ.26 కోట్ల 22 లక్షలు చెల్లించబడుచున్నాయనీ, ఈ కార్యక్రమము ద్వారా వృద్ధులు, వితంతు, కల్లుగీత, బీడీ, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు మరియు ఫైలేరియా, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు లబ్ధి పొందుతున్నారని ఆయన అన్నారు. మన జిల్లాలో శాంతి భద్రతల విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జిల్లాలో నేరాల నియంత్రణే లక్ష్యంగా, ఏదైనా నేరం జరిగిన వెంటనే ఛేధించాలనే దృక్పథంతో ప్రజలలో సిసిటివిల పైన అవగాహన పెంచి, జిల్లాలోని ముఖ్యమైన కూడళ్ళు, సున్నితమైన ప్రదేశాలు, వ్యాపార సముదాయాలు మొదలగు చోట్ల జిల్లా వ్యాప్తంగా 'నేను సైతం' ద్వారా 6,941 సిసి టివిలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా జిల్లాలో పలు ముఖ్యమైన కేసులు చేధించడం జరిగిందని జిల్లా నందు మహిళలు, విద్యార్థుల రక్షణ కొరకు షీ టీమ్ బృందాలను సబ్ డివిజన్ల వారిగా ఏర్పాటు చేయడము జరిగినదని ఆయన తెలిపారు. ఎవరైన పోకిరీలు మహిళలను వేధించినట్లు అయితే 100 నంబరుకు డయలు చేసి సమాచారము అందించాలని అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమం అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే కార్యక్రమాలను సభాపతి తిలకించారు. అదేవిధంగా అమర వీరుల కుటుంబాలను సన్మానించారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల నిర్వహించిన ప్రదర్శన స్టాళ్లను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి వీక్షించారు. ముందుగా వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా అధికారులు, ప్రజాప్రతినిదులతో కలిసి రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకల్లో శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా అదనపు ఎస్పీ హనుమంతరావు, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# రాష్ట్రాన్ని సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం కృషి : పట్నం మహేందర్ రెడ్డి



ప్రసంగిస్తున్న మహేందర్ రెడ్డి



జాతీయ జెండాకు వందనం చేస్తున్న మహేందర్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర చీఫ్ విప్, శాసనమండలి సభ్యులు డా. పట్నం మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, కలెక్టర్ గౌతం పోట్రు, డీసీపీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి లతో కలిసి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ....

**ఇందిరమ్మ ఇండ్లతో నివాస భద్రత:**

నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్టు తెలిపారు. గుడిసె వాసులకు శాశ్వత నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.

**భూ భారతి చట్టానికి విశదీకరణ:**

రైతుల భూముల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భరతి చట్టాన్ని తీసుకొచ్చిందని వివరించారు. జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు జిల్లా గ్రామాలన్నింటిలో భూ భరతి అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**యువతకు ఉపాధి - రైతులకు భరోసా:**

రాజీవ్ యువ వికాస పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.

ఎంపికైన లబ్ధిదారులకు రుణాల రూపంలో ఆర్థిక సహాయం అందించనున్నారు.రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి ఎకరాకు రూ.12 వేలు అందిస్తుండగా, ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోనే నగదు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్టు వివరించారు.

**అమరవీరులకు నివాళి - లబ్ధిదారులకు పంపిణీలు:**

ముందుగా కీసర చౌరస్తాలోని అమరవీరుల స్మారక చిహ్నం వద్ద అమరులకు పూలమాలలు వేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యక్రమ స్థలంలో అమరవీరుల కుటుంబాలకు శాలువాలు కప్పి సత్కరించారు.మైనార్టీ శాఖ ద్వారా ఎంపికైన ఐదుగురు లబ్ధిదారులకు కుట్టుమిషన్లు, వ్యవసాయ శాఖ సూచనల మేరకు నాణ్యమైన విత్తనాలను ఐదుగురు రైతులకు పంపిణీ చేశారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన 17 మంది క్రీడాకారులకు, పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

**సాంస్కృతిక కార్యక్రమాలకు అపూర్వ స్పందన:**

తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారులు ఆలపించిన పాటలు సభా వేదికను ఉల్లాసభరితంగా మార్చాయి.

ఈ వేడుకలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, గ్రంథాలయం చైర్మన్, డీఆర్వో హరిప్రియ, కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, మైనార్టీ అధికారి జి. కాంతమ్మ, కలెక్టరేట్ ఏఓ ఎల్. రామోహన్, వ్యవసాయ శాఖ ఎడిఎ చంద్రకళ, డీఈఓ ఐ. విజయకుమారి, యువజన శాఖ అధికారి గోపాల్, సివిల్ సప్లై డిఎం సుగుణబాయి, డీఎస్ఓ శ్రీనివాసరెడ్డి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**▶▶ కలెక్టర్, ఎమ్మెల్యేలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సి.ఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి**

**▶▶ తెలంగాణతల్లి చిత్రపటానికి, అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన నరేందర్‌రెడ్డి, కలెక్టర్, ఎమ్మెల్యే**













రంగారెడ్డి జిల్లా మేజర్‌న్యూస్ ప్రతినిధి (జూన్ 02): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా పోలీసులు గౌరవ వందనంతో ఆయనకు జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి సలహాదారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, తెలంగాణ సమగాభివృద్దే అమరులకు అసలైన నివాళి అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని ఆయన వివరించారు.

తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆప్యాయంగా పలుకరిస్తూ, అమరవీరుల కుటుంబాలను సత్కరించారు. అనంతరం జిల్లా జీవన జ్యోతి మహిళ సమాఖ్యకు 80 కోట్ల 02 లక్షల, 89 వేల రూపాయల చెక్కును, మెప్మా ద్వారా జిల్లాలోని 385 మహిళా సంఘాలకు 50 కోట్ల రుణాల పంపిణీ చెక్కులను ముఖ్యమంత్రి సలహాదారు అందజేశారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరింపజేశాయి. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులకు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి మెమోంటోలు అందజేసి అభినందించారు.

తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి కలెక్టరేట్ ఆవరణలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ఆర్డీఓ సంగీత తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల పునాదులపై పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని వేంనరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ శాఖలకు సంబంధించి స్టాల్స్‌ను సందర్శించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర పట్టణ,ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి, శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, రాచకొండ పోలీస్ అధికారితో పాటు డీఆర్ఓ సంగీత, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్‌రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# భూభారతి రెవెన్యూ సదస్సులను సమర్ధవంతంగా నిర్వహించాలి

**▶▶ ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనల మేరకు దరకాస్తులు స్వీకరించి పరిశీలన, సమగ్ర విచారణ చేపట్టాలి**

**▶▶ ఆర్‌డిఓలు, తహసీల్ధార్, నాయబ్ తహసీల్ధార్లు, ఎమ్ఆర్ఐ, సర్వేయర్లతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

రంగారెడ్డి జిల్లా మేజర్‌న్యూస్ ప్రతినిధి (జూన్ 02): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద భూ సంబంధిత సమస్యలపై రైతులు, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించేందుకు వీలుగా మంగళవారం నుండి రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామాల వారీగా చేపట్టే రెవెన్యూ సదస్సులను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. ఈ మేరకు సోమవారం జిల్లాలోని ఆర్డీఓలు, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లకు రెవెన్యూ సదస్సుల నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే పైలెట్ ప్రాతిపాదికన జిల్లాలోని కొందుర్గు మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులను జరిపి, క్షేత్రస్థాయి విచారణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదే తరహాలో ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండ పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తుల స్వీకరణ, వాటి పరిశీలన, విచారణ ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జూన్ 03 నుండి 20వ తేదీ లోపు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులను విజయవంతంగా పూర్తి చేయాలని గడువు విధించారు. ప్రతిరోజూ ఉదయం 9గంటలకు సదస్సులు ప్రారంభం కావాలని, సాయంత్రం వరకు అధికారుల బృందం సదస్సు జరిగే ప్రదేశంలో అందుబాటులో ఉంటూ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ రెవెన్యూ బృందాలు సకాలంలో గ్రామాలకు చేరుకోవాలని, సదస్సుల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని ఒకటి, రెండు రోజుల ముందే ఆ ప్రాంత రైతులు, ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే చోట తాగునీరు, సరిపడా కుర్చీలు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ కోసం కౌంటర్ ఏర్పాటు చేయాలని, దరఖాస్తుదారులకు సహకరించేలా హెల్ప్‌డెస్క్‌ను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా రైతులు, ప్రజలు దరఖాస్తులు దాఖలు చేసేలా చూడాలని, రిజిస్టర్లలో సమగ్ర వివరాలను నమోదు చేస్తూ, పూర్తి డాటాను కంప్యూటర్ ఆన్‌లైన్‌లోనూ పొందుపర్చాలని ఆయన ఆదేశించారు. సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించాలని, మొక్కుబడిగా కాకుండా ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా, సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతిలోని నిబంధనలపై పరిపూర్ణమైన అవగాహనను కలిగి ఉన్నప్పుడే, తప్పిదాలకు తావులేకుండా దరఖాస్తుల పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహించగల్గుతారని తెలిపారు. ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులోని వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ఎలాంటి ఆరోపణలు, విమర్శలకు తావు లేకుండా, విచారణ ప్రక్రియను పూర్తిగా నిబద్ధత, నిజాయితీగా నిర్వహించాలని ఆయన సూచించారు. అవకతవకలకు తావు కల్పిస్తే ప్రభుత్వ యంత్రాంగానికి, రెవెన్యూ వ్యవస్థకే చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ అధికారులు, ఉద్యోగుల బృందాలు ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఎవరైన కావాలని పొరపాట్లు చేస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేసేందుకు కూడా వెనుకాడబోమని ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి హెచ్చరించారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థను అమలు చేస్తున్నందున, ప్రతి దరఖాస్తును ఎంతో జాగ్రత్తగా పరిష్కరించాల్సి ఉంటుందని, దరఖాస్తుదారుడు తిరిగి అప్పీలుకు వెళ్లే పరిస్థితి ఉత్పన్నం కాకుండ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ జరిపి వాస్తవ పరిస్థితులతో కూడిన అభిప్రాయాలను నివేదికలో పేర్కొనాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ ప్రక్రియలు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరు సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. సాదాబైనామాలు, పీ.ఓ.టీ దరఖాస్తులకు సంబంధించి రికార్డుల పరిశీలన, ప్రభుత్వం వెలువరించే మార్గదర్శకాలకు అనుసరిస్తూ సాదాబైనామా, పీ.ఓ.టీలను క్రమబద్ధీకరించడం జరుగుతుందని దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఒకే దరఖాస్తులో ఒకటికంటే ఎక్కువ సంఖ్యలో భూ సమస్యలను పొందుపరిస్తే, ప్రతి సమస్యను తప్పనిసరిగా పరిశీలిస్తూ వేర్వేరుగా విచారణ జరపాలని అన్నారు. ప్రభుత్వ భూములను, అసైన్డ్ భూములను పరిరక్షించాలని కలెక్టర్ అన్నారు. రెవెన్యూ సదస్సులు రైతులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు.

# ప్రతి నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు



- ఐదుకురాల కంటే ఎక్కువ పొలము ఉంటే ఇందిరమ్మ ఇండ్లకు అర్హులు..
- ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంది
- తాండూరు ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జున్ 2:-** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల లబ్ధిదారులకు అందించేందుకు సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅధితులుగా తాండూరు ఎమ్మెల్యేబియ్యాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. సోమవారం తాండూరు మండల పరిధిలోని సంఘం కలన్ గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం నిరుపేద బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సూచించారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించిన ఒక్క లబ్ధిదారునికి ఒక రేషన్ కార్డు ఇవ్వకపోవడం విడ్డూరమని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క లబ్ధిదారునికి డబుల్ బెడ్ రూమ్ గాని సింగల్ బెడ్ రూమ్ గాని ఇచ్చిందా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తాండూరు నియోజకవర్గానికి అనేక నిధులను మంజూరు చేస్తున్నారని ప్రతి గ్రామమే అభివృద్ధి నా దేహమని ప్రజలకు ఉద్దేశించి తెలిపారు ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేలా తాండూరుకు కొత్తగా 55 బస్సులను తేవడం జరిగిందని మర్మూల గ్రామాలలో చదువుతున్న విద్యార్థులకు సమయానికి బస్సులను నడిపించే విధంగా బస్సు బియ్యం తో మాట్లాడి వచ్చే విధంగా చూస్తానని తెలిపారు ఈ కాకుండా రైతులకు, సబ్సిడీపై విత్తనాలు అందించడం జరుగుతుందన్నారు. రాజీవ్ యువ క్రాంతి ద్వారా నీరు పేద ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా ఈ పథకాన్ని అందిస్తామని సూచించారు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు తీసుకున్న వెంటనే పనులను ప్రారంభించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి,తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే. నాగప్ప, ఉత్తంచంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేస్త్రి వడ్డే శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శరన్ బసప్ప మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజకుమార్, కాంగ్రెస్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి నారాయణరెడ్డి, రాందాస్, గోపాల్, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్, మాజీ పిఎసిఎస్సి చైర్మన్ నారాయణ గౌడ్ మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్, రాజు, జర్నప్ప, ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్



**కోటపల్లి మేజర్ న్యూస్ (జూన్ 02 ):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోటపల్లి మండల కేంద్రంలో కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతోమంది త్యాగం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, నేడు రాష్ట్ర అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని, పేదల ప్రజల అండగా ఉండేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననాలు పొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, మాజీ మత్స్యశాఖ అధ్యక్షులు బందయ్య, మాజీ ఎంపిటిసి సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ జంగం సంగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ పోరాట ఫలితమే తెలంగాణ స్వరాష్ట్రం

### - రాష్ట్ర సాధనలో అమరవీరుల పాత్ర వెలకట్టలేనిది

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (జూన్ 02):** చౌడాపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం,ఎంపీడీఓ,రైతు వేదిక కార్యాలయలలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరపడం జరిగింది.సోమవారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామపంచాయతీ కార్యాలయలలో,అంగన్వాడి,పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను, ఎగరవేసి ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా ప్రజలు జరుపుకున్నారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలను అడుగడుగునా అవమాన పరుస్తున్న అప్పటి పాలకులు పట్టించుకోలేని పరిస్థితి ఉండేదని,ఆ పరిస్థితుల నుంచి నేడు ఆత్మగౌరవంతో తెలంగాణ గడ్డ పై తలెత్తుకొని నిలిచే విధంగా స్వరాష్ట్రాన్ని సాధించుకొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని అధికారులు అన్నారు.తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులకు ఇవే మ ఘన నివాళులు జోహార్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వహీదా ఖాతున్,వ్యవసాయ అధికారిణి పరిమళ,ఎంపీడీఓ సోమలింగం,విద్యాధికారి రాంచందర్,ఆర్ ఐ లింగప్ప,స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ రంగారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్,బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు శ్రీను,బంధయ్య,బి. వెంకటేష్,చాకలి యాదయ్య,శరత్,మణికంఠ,పోలీస్ సిబ్బంది,తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో



# నేటి నుండి భూ భారతి రెవెన్యూ సదస్సులు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 2) :** మేడ్చల్ మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం నుండి భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లుగా మేడ్చల్ ఇంచార్జ్ తహసీల్దార్ సునీల్ కుమార్ పత్రిక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి ప్రారంభమై 17వ తేదీ వరకు ఈ సదస్సులు జరుగుతాయని తెలిపారు. ఈ సదస్సులు ఉదయయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతాయని తెలిపారు. కాగా మంగళవారం మునీరాబాద్, కోనాయిపల్లి, 4న సోమారం, మైసిరెడ్డిపల్లి, 5న ఎల్లంపేట, నూతనకల్, 6న రావల్ కోల్, డబిల్ పూర్, 9న రాజబొల్లారం, అక్బర్జాపేట్, రైయిలాపూర్, 10న సహజాదిగూడ, గిర్మాపూర్, 11న పూడూరు, గోసాయిగూడ, బండమందారం, 12న అత్వెల్లి, శ్రీరంగవరం, బండకుంట 13న గౌడవెల్లి, ఘనపూర్,16న మేడ్చల్, గుడ్లపోచంపల్లి, కాజీగూడ,17న సుతారిగూడ, కండ్లకోయ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కాబట్టి రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సునీల్ కుమార్ కోరారు.

### తాండూరులో ఘనంగా జరుపుకున్న

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవవేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని



**తాండూరు మేజర్ న్యూస్ :(జూన్ 2)** తాండూరు పట్టణంలో సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తాండూరు పట్టణ సమీపంలో నీ హైదరాబాద్ రోడ్ మార్గంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పలువురు నేతలు, అధికారులతో కలిసి జాతీయ పతాకా న్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడు తూ తెలంగాణ రాష్టం ఏర్పడిన తర్వాత రాష్టం ఎంతో అభివృద్ధి చెందుతుంది అని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు అని అన్నారు రాష్టం కోసం ఎన్నో త్యాగాలు చేసిన అమరుల త్యాగాలను మరువలేము అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు దార సింగ్, రావిగౌడ్, అబ్దుల్ రాహుఫ్, అభిబ్ లాల, బంటు వేణుగోపాల్, మహిళనాయకురాళు నీరజ బాల్ రెడ్డి, మాదవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రజా పాలన ప్రభుత్వంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తాండూరు మండల కార్యాలయాలలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రత్యేక అధికారి, అబ్దుల్ సత్తార్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ తారా సింగ్, మైనింగ్ కార్యాలయంలో ఏడి సత్యనారాయణ, ఏటీవో కార్యాలయంలో ఏటిఓ వెంకట్రావు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ వెంకటయ్య జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో విశ్వప్రసాద్, పంచాయతీరాజ్ ఈ కార్యాలయంలో డీఎవో రవికుమార్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో కుమరయ్య, పంచాయతీరాజ్ డిఇ కార్యాలయంలో డి ఈ నాగభూషణం, జాతీయ జెండాను ఆవిష్కరించారు తెలంగాణ తల్లి స్లొగన్స్ చేశారు అనంతరం ఒకరికి ఒకరు సీట్లు పంచుకు న్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లలిత, ఆర్ ఐ గోపీ, పంచాయి తీలు నందిని రెడ్డి, సంతోష్, అశోక్, డివో శ్రీనివాస్ మైనింగ్ అధికారులు నిర్మల, టి ఏ నాగలక్ష్మి అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా ముందుకు పోతున్నాం.. : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## షాద్‌నగర్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు





ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 02): తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాటం ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదకొండు సంవత్సరాలు పూర్తయి పన్నెండవ సంవత్సరంలోనికి అడుగుపెడుతున్నామన్నారు. ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కొందరి పాలన కారణంగా అప్పులపాలయిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచేలా భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఇదిలా ఉండగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మహాత్మాగాంధీ పోటో పెట్టకపోవడంపై సీనియర్ కాంగ్రెస్ నేత, మొదటి దశ ఉద్యమకారుడు నాగిళ్ల గోపాల్ గుప్త కింద కూర్చుని నిరసన వ్యక్తం చేశాడు. అంతేకుకుండా తెలంగాణ రాష్ట్రీయ గీతాన్ని మొబైల్ ఫోన్‌లో పెట్టుకుని జెండా ఎగరవేయడంపై అధికారులపై పలు విమర్శలు వెల్లడయ్యాయి. ఇక స్థానిక పోలీసు అదికారులు రాష్ట్ర అవతరణ వేడుకలకు హాజరు కాకపోవడంపై ఎమ్మెల్యే గుర్రుమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీష్వ కిష్టయ్య, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ మహ్మద్‌అలీఖాన్ బాబర్, సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ విశ్వం, కొంకళ్ల చెన్నయ్య, చల్లా శ్రీకాంత్ రెడ్డి, రఘు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బాల్‌రాజ్ గౌడ్, మాజీ జెడ్పీటిసి వెంకట్రాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్ కరుణాకర్, ఇబ్రాహిం, అగ్గనూరి భస్వం, అందె మోహన్, సర్వర్ పాషా, శ్రీశైలం గౌడ్, జాంగారి రవి, మంచిరేవుల అశోక్, సురేశ్ గౌడ్, దిలీప్, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండలంలో నేటినుండి భూభారతి రెవెన్యూ సదస్సులు : మాడ్గుల తహసీల్దార్ వినయ్‌సాగర్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 02): మాడ్గుల మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామపంచాయతిలలో ఈనెల 3నుండి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వినయ్‌సాగర్, నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్‌లు తెలిపారు. రెవెన్యూ అధికారులు, ఉద్యోగులతో కూడిన రెండు బృందాలు ఆయా తేదిలలో నిర్ణయించిన షెడ్యూల్ మేరకు నేరుగా గ్రామాలకు చేరుకొని రైతుల నుండి రెవెన్యూ సంబంధిత, భూసమస్యలపై దరకాస్తులు స్వీకరించి వీలైనంతవరకు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని వారు వివరించారు. ఈ మేరకు రెవెన్యూ సదస్సుల వివరాలను సోమవారం వారు వెల్లడిస్తూ తహసీల్ధార్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్ శ్రీనయ్య, జూనియర్ అసిస్టెంట్ పోలె యాదయ్య, రికార్డ్ అసిస్టెంట్‌లు ఎడ్ల వెంకటేష్, విజయతో పాటు డేటా ఎంట్రి ఆపరేటర్ సందీప్‌లతో కూడిన మొదటి బృందం ఈనెల 3న సుద్ధపల్లి, 4న అన్నెబోయిన్‌పల్లి, 5న బ్రాహ్మణపల్లి, 6న దొడ్లపహాడ్, 9న అవురుపల్లి, 10న కలకొండ, 11న నాగిల్ల, 12న ఇర్విన్ గ్రామపంచాయతిల ఎదుట రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా నాయబ్ తహసీల్ధార్ వి. రాజశేఖర్, ఎంఆర్ఐ శేఖర్, ఏఎస్ఓ సాయిరాం, జూనియర్ అసిస్టెంట్ భార్గవ్, రికార్డ్ అసిస్టెంట్ బత్తుల రవీందర్‌రెడ్డి, భూభారతి ఆపరేటర్ సురేందర్‌లతో కూడిన రెండో బృందం ఈనెల 3న గిరికొత్తపల్లి, 4న కొల్కులపల్లి, 5న మాడ్గుల, 6న అందుగుల, 9న ఆర్కపల్లి, 10న అప్పారెడ్డిపల్లి, 11న రమణంపల్లి రెవెన్యూ శివారు సమీపంలోని ఆర్కపల్లి, లేదా సుద్ధపల్లి గ్రామపంచాయతిల ఎదుట రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసీల్ధార్ వినయ్‌సాగర్, నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్‌లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ఆయా రెవెన్యూ గ్రామాల పరిధిలోని రైతులంతా సద్వినీయోగం చేసుకోవాలని వారు కోరారు.



# బి జె ఎం సి లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు



గండిపేట్, మేజర్ న్యూస్ ( జూన్ 02)తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా బీజేఎంసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు.

అనంతరం ఆయన బి జె ఎం సి లో మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న సిబ్బందికి సన్మానించి, ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. వారితోపాటు మహిళ సంఘ సభ్యులతో తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర చెత్త పై అవగాహన ర్యాలీ లో భాగంగా కిస్మత్పూర్ గ్రామంలోని వివేకానంద చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి. శరత్ చంద్ర ,

మాజీమేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, వివిధ కమిటీ సభ్యులు, మేనేజర్ ఇ .మంజులత , డి ఈ. యాదయ్య , ఆర్. ఓ.శివ కుమార్ , ఏ ఈ. రాజ్ కుమార్, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, సిబ్బంది మరియు మహిళ సంఘల సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనలో అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు

## – యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 02): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మాడ్గుల మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో ఆర్కపల్లి గ్రామానికి 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అధికారులు ఇచ్చిన మార్కింగ్ మేరకు లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఆర్కపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారు తోలు సైదమ్మకు ప్రభుత్వం మంజూరుచేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సోమవారం స్థానిక నాయకులు, గ్రామస్థులతో కలిసి తిరుపతిరెడ్డి భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలోని ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్యల సహకారంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరినవెంటనే 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచే సినందుకు గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి భానుశ్రీ, గ్రామస్థులు, నాయకులు రమేష్, ఏ. రాజు, రాములు, ముత్తయ్య, నర్సింహ్మా, యాదమ్మ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి రంగాలలో రాణించాలి

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్0 2 ): చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు తల్లిదండ్రులపై ఆధారపడకుండా తమకు నచ్చిన స్వయం ఉపాధి రంగాలలో రాణించాలనీ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ నూతన ఎస్ వి ఎస్ డిజిటల్ ఫోటో స్టూడియోని నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వస్పుల శ్రీకాంత్ నీ అభినందించి, ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ యువత ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని స్వశక్తితో వాటిని సాధించేలా కష్టపడాలన్నారు. నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి నవ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు .యువత అవకాశాలను సృష్టించుకొని స్వయం ఉపాధి పొందేలా, వ్యాపారాలు ప్రారంభించటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహ, టీపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు జగన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరక్టర్ వస్పుల శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, కాంగ్రెస్ ముఖ్య నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,యువజన సంఘం ఉపధ్యక్షుడు శాబుద్దీన్, మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి అంగన్‌వాడీ టీచర్లు పాలాభిషేకం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 02) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం పురస్కరించుకుని సీఎం రేవంత్‌రెడ్డి అంగన్‌వాడీ టీచర్లకు రిటైర్‌మెంట్ 65 సంవత్సరాలు, బెనిఫిట్స్ 2 లక్షలు పెంచినందుకు పాలాభిషేకం చేశారు. మండలంలోని నేదునూరులో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని గ్రామ పంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు భారతమ్మ, సుమతి,యశోధ,అనితలు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి అప్జల్‌బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుష్పదర్శన్, సింగిల్ విండో డైరెక్టర్ పాండురంగారెడ్డి, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు బాలయ్య, సంజీవరెడ్డి, మంజుల బాబు, రూప్ చందర్, బొర్ర సురేష్, ఎగిరిశెట్టి నర్సింహ, మర్ల రాములు, శంకర్, నర్సింహ,మహేష్, పాండు, శ్రీరాములు, కృష్ణ, జంగయ్య, రమేష్, శ్రీహరి, కుమార్, భిక్షపతి, శ్రీను, పోషయ్య, అర్జున్, పర్వేజ్, అజారుద్దున్,ఫైజోద్దీన్, అమ్మస్, అమీర్ బేగ్, సల్మాన్, ఇంతియాజ్, ఆశా కార్యకర్తలు ముంతాజ్,సుజాత,జయసుధ,సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 2) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఎన్కేపల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మున్నీర్ పాషా జాతీయ జెండా ఎగరవేసి అమరవీరులను స్మరించుకున్నారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అద్యక్షులు మున్నూర్ శ్రీకాంత్, గ్రామ అధ్యక్షులు కరుణాకర్‌గౌడ్, నాయకులు బొమ్మిడి ముకుంద్‌రెడ్డి, ఎర్కుల శ్రీకాంత్, గ్రామ ప్రధాన కార్యదర్శి రాజు, గణేష్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

● ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**మొట్టమొదటిది ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి.**

**దోమ మేజర్ న్యూస్ (జూన్ 02):** దోమ మండల పరిధిలోని శివారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం నూతనంగా నిర్మించిన పరిగి నియోజకవర్గంలో మొట్టమొదటిది ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతోపాటు రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,సన్న బియ్యం పథకం అమలు చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను,ఇతర హామీలను నెరవేరుస్తుందన్నారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేరబోతుందని ఆయన పేర్కొన్నారు.66 గజాల స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు విడతలుగా రూ.5లక్షలు ఇవ్వనున్నట్లు చెప్పారు.అర్హత కలిగిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా వంటి పథకాలు అందుతాయని తెలిపారు.అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలిపారు.

**రైతులకు అధిక దిగుబడులు వచ్చే విత్తనాలు అందించాలి – ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి.**

రైతులకు అధిక దిగుబడులు వచ్చే విత్తనాలను అందించాలని ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు.శివారెడ్డి పల్లిలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.రైతులకు విత్తన శుద్ధి,విత్తనాల ఎంపిక ప్రాముఖ్యతను ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి వివరించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం రైతులకు భరోసానిచ్చే, వ్యవసాయాభివృద్ధికి దోహదపడే చక్కటి ప్రయత్నంగా మారనుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి,జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయుబ్,దోమ మండల ప్రత్యేక అధికారి రవికాంత్, ఎంపీడీవో పి.గామ్య, వ్యవసాయ అధికారి ప్రభాకర్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పి.రాఘవేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, కడుమూరి శ్రీను,రాజ పుల్లారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్రి, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ చెన్నయ్య, మొగులయ్య గౌడ్, వివిధగ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి.



సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి.

## యాలాల ఎంపీఓ గాలి యాదయ్యకు ఉత్తమ పురస్కారం..





**యాలాల మేజర్ న్యూస్:(జూన్ 02)** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న యాలాల ఎంపీఓ గాలి యాదయ్యకు ఉత్తమ సేవ పురస్కారం వరించింది.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,పరిగి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతులమీదుగా యాలాల ఎంపీఓ గాలి యాదయ్యకు ఉత్తమ సేవ అవార్డును అందజేశారు.మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి తక్కువ కాలంలోనే మంచి అధికారిగా గుర్తింపు పొందారు.ఆయన సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారని, ఇందులో భాగంగానే అవార్డును అందజేసినట్లు తెలిపారు. యాదయ్యకు అవార్డు రావడంపట్ల మండలంలోని ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు,రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



యాలాల మేజర్ న్యూస్ :(జూన్ 02) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం యాలాల మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పుష్పలీల తహశీల్దార్ కార్యాలయం తహశీల్దార్ వెంకటస్వామి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ గిరితో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కిరణ్ కుమార్, ఎంఈఓ రమేష్,ఆర్ఐ వేణు జూనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

● ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ పతాక అవిష్కరణ చేసిన మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 02)ః

నీళ్లు , నిధులు నియామకాల్లో మా వాట మాకు కావాలంటూ కొట్లాడి తెలంగాణ సబ్బండ వర్గాల అకాంక్ష నెరవేరిన రోజు జూన్ 2వ తేది అని పెద్దేముల్ మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద, గ్రామాలల్లో తెలంగాణ రాష్ట్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాక అవిష్కరణను ఘనంగా జరుపుకున్నారు. పెద్దేముల్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద ముందు మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, ఎమ్మార్వో కార్యాలయం వద్ద తహసీల్ధార్ వెంకటేష్‌ప్రసాద్, బీసీ బాలుర వసతి గృహం వద్ద ఎంపీడీఓ రతన్‌సింగ్, ఎంఈఓ కార్యాయలం వద్ద ఎంఈఓ నర్సింగ్‌రావు, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం వద్ద చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో ట్రైనీ ఎస్ఐ పుష్పలతరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బుచ్చిబాబు, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ పవన్ పీతన్,



పెద్దేముల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకుంటున్న అధికారులు



మహిళ సమైఖ్య భవనంలో ఏపీఓ బాలయ్య, ఉపాధి హమి కార్యాలయం వద్ద మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, గ్రామ పంచాయతి వద్ద పంచాయతి కార్యాదర్శి లాలప్ప,, విద్యుత్ కార్యాలయం ఏఈ రఘువీర్‌తో పాటు పలు శాఖల కార్యాలయాల వద్ద సంబందిత అధికారులు జాతీయ పతాక జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ తల్లి గీతంను ఆలపించారు.అదేవిదంగా మండలంలోని బండమీదిపల్లి గ్రామ పంచామయతి కార్యాలయం వద్ద పెద్దేముల్ డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్‌లు, బుద్ధారంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, కోండాపూర్‌లో– పంచాయతి కార్యదర్శి రమేష్, మన్‌సాన్‌పల్లిలో కార్యదర్శి – గణేష్, మంబాపూర్‌లో కార్యాదర్శి– సంజీవ్, కందనెల్లితో ప్రత్యేకాధికారి నీరజ్‌కుమార్, ఇందూర్‌లో పంచాయతి కార్యదర్శి బలరాం, తట్టెపల్లి పంచాయతి కార్యదర్శి– గోపాల్, అడ్కిచెర్లలో పంచాయతి కార్యదర్శి– రవి ప్రసాద్, ఆత్కూర్‌పంచాయతి కార్యదర్శి ఆర్చన, గాజీపూర్ పంచాయతి కార్యదర్శి – సుశీల, గోట్లపల్లి పంచాయతి కార్యదర్శి– పరమేష్, హన్మాపూర్ పంచాయతి కార్యదర్శి– నర్సిములు, పాషాపూర్ పంచాయతి కార్యదర్శి– రవి ప్రసాద్‌తో పాటు పలు గ్రామాలల్లో పంచాయతి కార్యదర్శులు తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గోన్నారు.



# ఘనంగా తెలంగాణ ఉద్యమకారులకు ఆత్మీయ సన్మానం

**● ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి ● తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్**



ఘనంగా తాండూర్ తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

**తాండూరు/యాలాల మేజర్ న్యూస్: (జూన్ 2)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తాండూరు జయశంకర్ చౌక్ వద్ద ప్రో. ఆచార్య జయశంకర్ కు పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారులు. ఉద్యమకారులకు ఆత్మీయ సన్మానంలో మాజీ తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు నూలీ శుభ్రప్రద్ పటేల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తాండూరులో క్రియాశీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించిన ఎన్ఎస్పి ట్రస్ట్ కార్యాలయంలో సన్మానం చేసిన బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలం తెలంగాణ ఉద్యమకారులు గౌరవ భృతి ఇంకా కూడా అమలు చేయలేదు. తెలంగాణ ఉద్యమకారులకు మీరు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం,గతంలో మీరు తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా మీరు హైద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ ఉద్యమకారులు పిలిచి ఉద్యమకారుల గురించి ఏ ఒక్క మాట చెప్పకుండా ఎలాంటి హామీ ఇవ్వకుండా పంప్యారు,నేటికి సంవత్సరం ఆవుతుంది, కానీ మీరు ఎలాంటి హామీలు కూడా తెలంగాణ ఉద్యమకారులు అమలు చేయక పోవడం చాల బాధాకరం అని ,ఇప్పటి కైనా తెలంగాణ ఉద్యమకారులకు మీరు ఇచ్చిన హామీలు అమలు చేయాలి అని అయన డిమాండ్ చేసారు లేని పక్షంలో మా కార్యాచరానా చేపడతాం అని అయన హెచ్చరించారు,

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాలుగు మండల తెలంగాణ ఉద్యమకారులు, వీరమణి, గోవింద్ రావు,శ్రీనివాస్ రెడ్డి పర్యాద రామకృష్ణ,అబెద్ చౌస్, పేరోజ్ ఖాన్ దత్తాత్రేయ రావు,ప్రకాష్ గౌడ్ ,కేశవులు సంజయ్ గౌడ్,జిల్లానీ,ముజీబ్ ఖాన్ రామకృష్ణ,నరేష్,కమల్ ప్రసాద్,భాను,మోఇజ్, రవీందర్,బస్వలింగం పాషా వెంకట్ యాదవ్ మల్లేశం నూరుద్దీన్ చంద్రశేఖర్ నరేష్ తోటి ఉద్యమకారులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# నేటి నుండి మండలాలలో రెవిన్యూ సదస్సు

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్రా జిల్లా ప్రతినిధి మేజర్ణ్ల న్యూస్ ( జులై 02 ) : ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి 20 వ తేదీ వరకు ప్రతి మండలంలో తాసిల్దార్, నాయబ్ తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతు ందని మరియు భూభారతి చట్టం అనుసారం దరఖాస్తులను తక్షణమే పరిష్కరించబ డడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు. కావున భూ సమస్యలు గల రైతులు మీ గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున మీ దరఖాస్తులను అందించినట్లయితే పరిష్కరించడానికి వీలుంటుందని తెలిపారు. కాబట్టి ఈ అవకాశాన్ని భూ సమస్యలు ఉన్న రైతులు అందరూ వినియోగించుకో గలరని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.

# వాహన తనిఖీలను పకడ్బందీగా చేపట్టాలి

▸ రాచకొండ సీపీ సుధీర్ బాబు ▸ సాగర్ రహదారిపై వాహనాలను తనిఖీ చేసిన సీపీ ▸ సీపీ వెంట మహేశ్వరం డీసీపీ సునితారెడ్డి, సీఐ ఎ మధు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



సాగర్ రహదారిపై పోలీసులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును పరిశీలిస్తున్న రాచకొండ సీపీ సుధీర్ బాబు, డీసీపీ సునితా రెడ్డి

మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 02) : సాగర్ రహదారిపై వాహన తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని సీపీ సుధీర్ బాబు సీఐ మధు, పోలీసు సిబ్బందిని ఆదేశాంచారు. ఈ నెల 5న బక్రీద్ పండుగ నేపథ్యంలో మండలంలోని ఆగపల్లి గ్రామం సాగర్ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును డీసీపీ సునితా రెడ్డితో కలిసి సీపీ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలను సీజ్ చేయాలని సూచించారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. చట్ట విరుద్ధంగా ఆవులు, దూడలు రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా తరలిస్తే వాహనాలు స్వాదీనం చేసుకోవడమే కాకుండా బాధ్యులపై కఠిన చర్యలుంటాయన్నారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సీపీ పోలీసులకు సూచించారు.

# అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం

**– కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డిలు**



కడ్తాల్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 02):
నాలుగున్నరకోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష తెలంగాణ ప్రత్యేక రాష్ట్రసాధనకు వందలాది మంది యువకులు, విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని, తెలంగాణ మలిదశ ఉధ్యమానికి అకుంఠిత దీక్షతో ఊపిరిపోసి స్వరాష్ట్ర కలను సాకారం చేసిన ధీశాలి బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ అని కడ్తాల్ మండల మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డిలు అన్నారు. అమరుల త్యాగఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా మండల కేంద్ర కూడలిలో మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో ఎందరో అమరవీరులు తమ ప్రాణాలను లెక్క చేయక ఉద్యమానికి ఊపిరిపోసి తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించారని కొనియాడారు. మలిదశ ఉద్యమంలో కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ ఏర్పాటని తెలిపారు. అనంతరం వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నయ్య, మాజీ ఎంపీటీసీలు పాత్లావత్ లచ్చిరాం నాయక్, బొప్పిడి గోపాల్, ప్రియా రమేష్, మంజులా చంద్రమౌళి, పంత్యా నాయక్, మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి, ముదివెంటి సులోచనా సాయిలు, సుంకరి భాగ్యమ్మ జంగయ్యగౌడ్, నక్కపోతు యాదయ్య, మాజీ రైతు కో ఆర్డినేటర్‌లు జోగు వీరయ్య, మంగళపల్లి నర్సింహ్మా, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్, రామచంద్రయ్య, మహేష్, రమేష్, రవి, కృష్ణ, జంగయ్య, వెంకటేష్, సురేష్, వివిధ గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్షులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 02):**
ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో తెలం గాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహిం చారు. మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మేడ్చల్ కాంగ్రెస్ బి బ్లాకు అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కాంగ్రెస్ శ్రేణులు హాజరై తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేయగా జాతీయ జెండాను మామిళ్ల ముత్యాలు యాదవ్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తబ్రాహ్మణపల్లిలో వడివడిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

**★ స్థానికులతో కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన మాజీ కోఆప్షన్ సభ్యులు**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 02): మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి గ్రామంలో ఇండ్లులేని నిరుపేదలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 10 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు మాడ్గుల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి తెలిపారు. సంబంధితశాఖ అధికారులు ఇచ్చిన మార్కింగ్‌తో లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను వేగవంతం చేసినట్లు ఇప్పటికే నలుగురు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించడం జరిగిందని, మరో 6మంది మరో రెండెరోజుల్లో ఇంటి నిర్మాణాలను ప్రారంభించనున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు గ్రామానికి చెందిన లబ్ధిదారులు జడ్డు మరియమ్మ, జడ్డు చిన్నమ్మ, జమిడిక పున్నమ్మ, నీరుడు అరుణ తదితరుల ఇంటి నిర్మాణాలకు సోమవారం మాజీ కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డి భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులంతా త్వరితగతిన, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇంటి నిర్మాణాలు పూర్తిచేసి ప్రభుత్వం ద్వారా నిర్మాణ పురోగతిని బట్టి 5లక్షల రూపాయల బిల్లులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి సాయి, మాజీ సర్పంచ్‌లు జోజమ్మ, బొమ్ము మంగమ్మనాగయ్య, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మార్పు అభివృద్ధికి మలుపు...



**మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్ 02**
ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాధంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం -2జూన్ నుంచి 10 సెప్టెంబర్ వరకు కొన సాగుతుందని నగర ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీర్జాదిగూడ నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవా న్ని పురస్కరించుకొని జాతీయ జెండాను కమిష నర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వందరోజుల కార్యక్రమంలో భాగంగా నాలాలల్లో పూడిక తీయుట. ఇంటింటికి చెత్త సేకరణ చేయు విధానంపై అవగాహణ కార్యక్రమాలు. పట్టణ పరిశుభ్రతకోసం అవగాహణ కలిగించేవిధంగా గోడపై చిత్రాలు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం. పబ్లిక్, కమ్యూనిటీ మరుగు దొడ్ల పరిశుభ్రత నిర్వాహణ రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలను తొలగించడం.

## పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కమీషనర్ త్రిలేశ్వర్ రావు




తడిపొడి చెత్త ప్లాట్ల సందర్శణ ఘణవ్యర్ధాల నిర్వహణ పాఠశాలల్లో కంపోస్టు యూనిట్ల ఏర్పాటు, కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటు. ఓవర్ హెడ్ ట్యాంకుల శుభ్రపరుచుట, శిథిలావస్థలో ఉన్న భవాణాల తొలగింపు, నగర సౌందర్యంకోసం జంక్షన్ల ఏర్పాటు. వీధికుక్కల నియంత్రణ. వణ మహెూత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం కార్యాలయ పారిశుద్య కార్మికులను సంన్మానించి. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజి మేయర్లు మాజి కార్పోరేటర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ వేడుకలు, జెండా ఆవిష్కరణ, ర్యాలీ




**కీసర,జూన్2: మేజర్ న్యూస్ :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మున్సిపల్ కమిషనర్ ఎ. నాగమణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి హాజరైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన '100 రోజుల కార్యాచరణ ప్రణాళిక' ప్రారంభానికి అనుగుణంగా మానవహారం ఏర్పాటు చేసి, అధికారులు, సిబ్బంది ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి పీఎస్ రావు నగర్ రోడ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటేశం, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, మాజీ వైస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగారంలో జాతీయ పతాక ఆవిష్కరణ

### 100 రోజుల ప్రణాళికకు శ్రీకారం - కొత్త పోస్టాఫీసు ప్రారంభం



**జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కమిషనర్ భాస్కర్ రెడ్డి. పక్కన అధికారులు, మున్సిపల్ సిబ్బంది.**

కీసర,మేజర్ న్యూస్ (జూన్ 02):
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈకార్యక్రమంలో స్థానిక ప్రజలు, అధసిబ్బంది హర్షాతిరేకాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ 100 రోజుల అభివృద్ధి ప్రణాళికను ప్రారంభించారు. అనంతరం పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన జంక్షన్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించారు. అలాగే వనమహెూత్సవం కోసం గుర్తించిన స్థలాన్ని సమీక్షించారు. తదనంతరం గోధుమకుంట వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన కొత్త పోస్టాఫీసును అధికారికంగా ప్రారంభించారు. "ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉంది," అని కమిషనర్ భాస్కర్ రెడ్డి తెలిపారు.

## భూ యజమానులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగించుకోవాలి...

### మూడు చింతలపల్లి తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే02)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను భూ యజమాన్యులు సద్వినియోగం చేసుకోవాలని మూడు చింతలపల్లి తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి పేర్కొన్నారు. భూభారతి కొత్త ఆర్ఓఆర్ 2025 చట్టం అమల్లో భాగంగా ఈ నెల 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు గ్రామాల్లో రెవెన్యూ సంస్థలు నిర్వహిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయని తెలిపారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో యజమానులు తమ భూ సమస్యలను దరఖాస్తు రూపంలో రెవెన్యూ అధికారులకు నేరుగా అందించాలని తెలిపారు. భూ యజమానులు సమర్పించిన దరఖాస్తును పరిశీలించి సమస్యలను విచారించి వాటిని ఆన్లైన్లో నమోదు చేసి ఖచ్చితమైన సమాచారాన్ని ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ రెవెన్యూ సదస్తులు నేడు (3వ) తేదీన మూడు చింతల పల్లి, చిన్న పర్వతాపురం, నాగిశెట్టిపల్లి, 4వ తేదీన పోతారం, కేశవాపూర్, యాకత్ పూర్, 5వ తేదీన కేశవరం, ఉషార్ పల్లి, 6వ తేదీన జగన్ గూడ, సంపన్ బోల్, ఉద్దె మర్రి, 9వ తేదీన కొల్తూర్, అద్రాస్ పల్లి, 10వ తేదీన అనంతరం,లింగాపూర్, 11వ తేదీన లక్ష్మాపూర్, నారాయణపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఉంటాయని ఈ సదస్సులను భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## బిఎంఆర్ విలేజ్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం

### చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి




**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్2 :-** బిఎంఆర్ విలేజ్ టోర్నమెంట్ చెంగో ల్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు రాము యాదవ్ ఆధ్వర్యంలో గత 17 రోజుల నుండి తాండూర్ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుండి 43 క్రికెట్ టీంలు పాల్గొనగా అందులో ఫైనల్ కు వచ్చిన గుంతా బాస్ పల్లి, పెద్దముల్ టీములు ఫైనల్లో తలబడదు పెదెములు గ్రామ క్రికెట్ టీం విజేతగా నిలిచింది రన్నర్‌గా గుంత బాస్ పల్లి గ్రామం నిలువగా మొదటి బహుమతి గెలుపొందిన పెదేముల్ టీం 30000 నగదు, రన్నర్ ఆఫ్ గా నిలిచిన గుంత బస్ పల్లి గ్రామానికి పదివేలు వేల రూపాయలు నగదును తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు అనంతరం ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ చెంగల్ యువ నాయకులు రాము ఆధ్వర్యంలో విలేజ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గ్రామాలలో ఉన్న యువకుల నైపుణ్యాన్ని వెలిగి తీయడం నువ్వు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. క్రీడలులో పాల్గొన్న యువకులకు బహుమతులను ప్రదానోత్సవం చేశారు ఎమ్మెల్యేతో పాటు తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలరెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జె. నాగప్ప, ఉత్తమ్ చంద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, హర్షవర్ధన్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జగదీశ్వర్ పురుషోత్తం రెడ్డి, ప్రవీణ్ గౌడ్, డైరెక్టర్ జర్నప్ప రాజకుమార్ తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు సుధాకర్, క్రీడా అభిమానులు నాయకులు పాల్గొన్నారు.




### వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి

## విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం...

### పూజలో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (జూన్02)**
అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మజీద్ పూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం సోమవారం వైభవంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ శ్రేణులతొ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ గౌడ్, కాంగ్రె స్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, ఏం సి డైరెక్టర్ బిక్షపతి,శశిధర్ రెడ్డి, గౌడ సంఘ నాయకులు అబ్బాగౌని ఎట్టయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్, భాస్కర్ గౌడ్, నారాయణ స్వామి గౌడ్, పెద్ద పాండు గౌడ్, రవి గౌడ్, జగదీష్ గౌడ్, లింగం గౌడ్, సురేష్ గౌడ్, గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

-27ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు
-విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానం
-ఆత్మీయ కలయికతో ఆగిపోకుండా సొసైటీ ఏర్పడి ముందకు సాగాలి
- చిలుకూరు గురుకుల పాఠశాల మాజీ ప్రిన్సిపల్ లక్ష్మయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 2) ః రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని చిలుకూరు గ్రామ రెవెన్యూలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలకు 75 మంది విద్యార్థులు 1998-99లో చదువుకున్నారు. ఆదివారం చేవెళ్ల మండలం ముడిమ్యాలలోని ఓ ఫామ్‌హౌస్‌లో అపూర్వ కలయిక(సమ్మేళనం)ను విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులతో కలిసి కన్నులపండువగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంకు సుమరుగా 40 మంది విద్యార్థులు హజరయ్యారు. పాఠశాలల నుండి వీడి 26 సంవత్సరాలు పూర్తి చేసుకొని 27 ఏండ్ల వసంతాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా పూర్వవిద్యార్థులంతా ఒకచోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఒకరినొకరు ఆత్మీయంగా పలకలరించుకొని ఆలింగనం చేసుకున్నారు. చదువులు నేర్పిన అప్పటి గురువులు ఆత్మీయ సమ్మేళనంకు రావడంతో విద్యార్థుల ముఖంలో ఆనందం ఉప్పొంగింది. పాఠశాలలో చదువుకున్న రోజుల్లో చేసిన చిలిపి చేష్టాలు, తీపిజ్ఞాపకాలను నెమరువెసుకున్నారు. విద్యార్థులు ఎంతో ఆత్మీయంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి మెమొంటోలను అందించి గురువుల ఆశీస్సులు పొందారు. 26 ఏళ్ల తర్వాత కూడా తమను గుర్తు పెట్టుకొని ఆత్మీయ అనుబంధంతో ఆహ్వానించి అతిగౌరవంగా సన్మానించడంతో ఉపాధ్యాయులు ఆనందంతో ఉప్పొంగారు.
ఆత్మీయ కలయికతో ఆగిపోకుండా సొసైటీ ఏర్పడి ముందకు సాగాలి.



-చిలుకూరు గురుకుల పాఠశాల మాజీ ప్రిన్సిపల్ లక్ష్మయ్య

విద్యార్థులు విద్యాబుద్ధులు పొంది వృద్ధిలోకి రావడంతోపాటు సమాజంలో వెనుబడిన వారిని కూడా వృద్ధిలోకి తీసుకొచ్చేవిధంగా కృషి చేయాలని చిలుకూరు గురుకుల పాఠశాల మాజీ ప్రిన్సిపల్ లక్ష్మయ్య అన్నారు. తమతోపాటు చదువుకున్న స్నేహితులకు ఎలాంటి సమయంలో ఆపద వచ్చిన మద్దతు ఇవ్వాలని పూర్వ విద్యార్థులకు సూచించారు. 26 ఏళ్ల తర్వాత ఒకే వేదిక మీద కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం తమలో గట్టి బంధాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఒక మైలురాయివంటిదన్నారు. ఆత్మీయ కలయికతో ఆగిపోకుండా అందరు సొసైటీగా ఏర్పడి విద్యాబుద్ధులు పొందిన పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రస్తుత విద్యార్థులకు ప్రోత్సాహం అందించాలన్నారు. తోటి స్నేహితులు మంచి వృత్తిలో ఉన్నారని దిగులుపడకుండా తము చేసే పనిలో అంకితభావంతో పని చేసి నిజాయితీగా ఉండి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు. తమ శక్తి మేరకు మీరు చేసే సేవా కార్యకమాల్లో భాగస్వాములవుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్‌రెడ్డి, బాలక్రిష్ణ, పద్మారెడ్డి, భారతి, తాజావుద్దీన్,పద్మకుమారి, విజయ్‌కుమార్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# 100 రోజుల కార్యాచరణ సిద్ధం...





మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 2)ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల పాటు చేయవలసిన కార్యచరణని మణికొండ మున్సిపల్‌లోని పంచవటి కాలనీ నుండి మర్రిచెట్టు వరకు ర్యాలి నిర్వహించడం జరిగింది. అనంతరం మర్రిచెట్టు జంక్షన్ వద్ద నుండి రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎస్ హెచ్ జి ఉమెన్స్ మరియు మున్సిపల్ సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మేనేజర్ శ్రీధర్, డి.ఈ. శివసాయి, ఏఈ. సంజయ్, మాజీ కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువకులు మేధావులు తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ వెన్నంటే

★బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ ★బి ఎం సి బి ఆర్ ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 02): తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ సందర్భంగా బడంగ్ పేట్ బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ నందు జాతీయ జెండా ఆవిష్కరించిన అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి. మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం, బడంగ్ పేట్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు రామిడి రామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పార్టీ ఆఫీస్ ఆవరణలో జాతీయ జెండా పలువురు ప్రజాప్రతినిధులు బి ఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామిడి రామిరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎంతో మంది విద్యార్థులు మేధావులు ఆత్మబలిదానం చేసుకున్నారని, 1969 తెలంగాణ ఉద్యమం ప్రారంభం కావడం, స్వర్గీయ మాజీ మంత్రి పటోళ్ల ఇంద్రారెడ్డి సైతం తెలంగాణ ఉద్యమంలో పెద్ద ఎత్తున పోరాటం చేసిన గొప్ప నాయకులు అని పేర్కొన్నారు. మలిదశ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదవులను తృణప్రాయంగా వదిలివేసి తెలంగాణ ఉద్యమం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. నీళ్లు నిధులు నియామకాలు అన్న నినాదంతో కేసీఆర్ ఆధ్వర్యంలో యువకులు మేధావులు తెలంగాణ ప్రతి పల్లె నుండి పట్టణం నుండి పెద్ద ఎత్తున కేసీఆర్ వెంట నడిచి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని రామ్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యమం కోసం పోరాటం చేశారని ఇది గమనించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ ఉద్యమంలో ఎంతో మంది విద్యార్థులలో శ్రీకాంత్ ఆచారి, సిరిపురం యాదయ్య లాంటి విద్యార్థులు ఆత్మబలిదానం చేసుకోవడం జరిగిందని వారి ఆత్మకు శాంతి కలగాలని వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని ఆయన నేటి యువతను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంరెడ్డి వెంకట్ రెడ్డి, పెద్ద భావి శ్రీనివాసరెడ్డి, భీమిడి జంగారెడ్డి, ఏనుగు రామిరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, ముత్యాల కృష్ణ, చిత్రం సాయి, పుట్టగళ్ళ సంతోష్ శ్రీనివాసరాజ్, నరేందర్ రెడ్డి, దర్శన్, మహిళలు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జాతీయ జెండాకు సెల్యూట్ చేసి తెలంగాణ ఉద్యమాన్ని చాటి చెప్పారు.

# మున్సిపల్ కార్యాలయ పనులు పరిశీలన....



మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 2)ః మణికొండ మున్సిపల్‌లోని నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవనం నూతన నిర్మాణాన్ని మున్సిపల్ కమిషనర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ. శివసాయి, ఏఈ. సంజయ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, కార్యనిర్వహక అధ్యక్షులు కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు, లక్ష్మీనారాయణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకం

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 02): తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని వారి కారణంగానే ఉద్యమం తీవ్రరూపం దాల్చి విజయవంతమయిందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్బా దినోత్సవ వేడుకలను షాద్‌నగర్ పార్టీ కార్యాలయంలో ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులతో కలసి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయజెండాతో పాటుగా బీఆర్ఎస్ జెండాను ఆయనెగరవేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారులను సన్మానించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మేదావులు, అధికారులు, కుల సంఘాలు, కార్మిక సంఘాలు ఇలా ప్రతి ఒక్కరు తమదైన రీతిలో పాల్గొన్నారన్నారు. ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలు చాలామంది జైలుకు వెల్లారని, మరికొందరిపై పోలిసులు అక్రమ కేసులు బనాయించారని ఆయన గుర్తు చేశారు. సీమాంధ్ర పాలకుల ఒత్తిడికి తలొగ్గకుండా, వారి బెదిరింపులకు భయపడకుండా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తీరు నే టి యువతకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ ఈట గణేశ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంకాయల నారాయణ రెడ్డి, మన్నె కవితా నారాయణ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ నరేందర్, నాయకులు నటరాజ్, లక్ష్మినర్సింహ్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం అభివృద్ధే ప్రజా ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లుమేజర్ న్యూస్ (జూన్0 2) : రైతుల సంక్షేమం అభివృద్ధే ,ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రైతులకు అధిక దిగుబడులను అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన వరి, జొన్న విత్తనాలను పంపిణీ చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలో నాణ్యమైన విత్తనాలను రైతులకు అందజేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. నా నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం.. ప్రోగ్రాం లో భాగంగా మండలానికి చెందిన పది మంది రైతులకు 10 కేజీల వరి మినీ కిట్స్ ని సరఫరా చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యము రెవెన్యూ విలేజ్ కి ముగ్గురు రైతులకు చొప్పున ఫౌండేషన్ సీడ్ సాగు చేయబడి ఆ సీడ్ ను వచ్చే సంవత్సరము ఆ గ్రామానికి ఉపయోగపడే విధంగా చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా నరసింహ, ఏ డి ఏ ఆమనగల్ కె శోభారాణి, ఈ పథకానికి ముఖ్య పరిశీలకులు గా విచ్చేసిన శాస్త్రవేత్త డాక్టర్ కల్పన, ఏఈవోలు, భూదేవి గాయత్రి, కేధర్ ,మీనాక్షి, నిఖిత, రైతులు పాల్గొన్నారు.

# ఎన్‌సిసి కేడెట్లు విధినిర్వహణ, విపత్తుల నిర్వహణలో సమస్యల పరిష్కారిని ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి - ప్రొఫెసర్ టి.వి.ఎన్.ఎం.ఆర్ భూషణ్



ఎన్సిసి అధికారులకు అక్షరభ్యాన్ కిట్ బహుకరిస్తున్న మల్లారెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 02) :** ఎన్‌సిసి కేడెట్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోని విధినిర్వహణ, విపత్తుల నిర్వహణలతో పాటు పలు సమస్యలను టెక్నాలజీ వినియోగం ద్వారా అధిగమించవచ్చునని ఎన్.ఎం.ఆర్.సి ప్రొఫెసర్ టి.వి.ఎన్.ఎం.ఆర్ భూషణ్ సూచించారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి దివ్యానగర్ లోని నల్ల మాల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్ ఆవరణలో ఎన్‌సిసి కేడెట్ల బెటాలియన్ శిక్షణ శిభిరంలో పాఠశాల, కళాశాల 750 మంది ఎన్‌సిసి కేడెట్లకు 10 రోజుల శిక్షణ కార్యక్రమంలో సోమావారం ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులను సమాజ సేవకు, దేశభక్తి, మాతృభూమి రక్షణకు కార్యో న్ముఖులను చేసే విధంగా ఎన్‌సిసి ఏర్పాటు అయిం దని అన్నారు. ఈ శిక్షణ శారీరక దృఢత్వం తో పాటు మానసిక వ్యక్తిత్వ వికాసానికి పేద్ద



పీఠవేశా రని గుర్తు చేశారు. ఎన్.ఎం.ఆర్.సి ఆధ్వర్యంలో ఎన్‌సిసి కేడెట్లకు అందించి యోగా శిక్షణను కల్నల్ ఎం.ఎస్ కుమార్ సందర్శించారు. ఈ మేరకు ఆతిథ్యం ఇచ్చిన ఎన్ఆ ర్ఈసి విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. దీనికి నల్ల మల్లారెడ్డి తను ప్రత్యేకంగా విద్యా వ్యవస్థ లో వునాధి నుండే విద్యార్థులలో నాణ్యత పెంచాలని తీసుకవచ్చిన అక్షరాభ్యాస్ కిట్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల డైరెక్టర్లు దివ్య నల్ల, స్నేహ నల్ల, ఎన్‌సిసి అధికారులు, ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి బంటారం మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులు ...

### ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్న భూభారతి చట్టం

**బంటారం, మేజర్ న్యూస్ (జూన్ 02):** ఈరోజు మంగళవారం నుండి బంటారం మండలంలో 3వ తారీకు నుండి 10. తారీకు వరకు భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని బంటు వారం ఎమ్మార్వో విజయ్ కుమార్ మరియు డిప్యూటీ ఎమ్మార్వో మహేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా బంటారం ఎమ్మార్వో విజయకుమార్ మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న భూ సమస్యలపై భూభారతి చట్టం ఇట్టి రెవెన్యూ సదస్సుల్లో ప్రతి గ్రామంలో భూ సమస్యల పరిష్కారం చేయడం జరుగుతుందని. ప్రతి ఊరి గ్రామ పంచాయితీ దగ్గరలో రెవెన్యూ సిబ్బంది వచ్చిన రోజు ఎలాంటి సమస్యలున్న రైతులు ఆరోజు రెవెన్యూ సిబ్బందికి మీ సమస్యలు చెప్పాలని ఎలాంటి సమస్యలైనా సమస్యలను పరిష్కరించేందుకే ఈ భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని. ఈ సదస్సులను ప్రతి గ్రామ రైతు సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు అధికారులు షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు మీ గ్రామంలోనే ఉండి మీ భూ సమస్య పత్రాలను వారికి రైతులు అందజేయగల రని వారు కోరారు.

**మండలంలోని రెవెన్యూ సదస్సు రెండు బృందాలుగా నిర్వహించడం జరుగుతుంది**

1 ఎమ్మార్వో విజయ్ కుమార్ బృందం
కిరణ్ కుమార్ సీనియర్ అసిస్టెంట్. నరేష్ జూనియర్ అసిస్టెంట్. అనిత జూ అసిస్టెంట్. శివయ్య రికార్డ్ అసిస్టెంట్. హనుమంతు కంప్యూటర్. వారి బృందం
2. డిప్యూటీ తాసిల్దార్ మహేష్ కుమార్ బృందం
రాంగోపాల్ ఆర్ఐ. శ్రీనివాస్ జూ అసిస్టెంట్. హర్షద్ రికార్డ్ అస్టెంట్. రాజు రెండు బృందాలుగా మండలంలోని ప్రతి గ్రామంలో భూ సమస్యలు నిర్వహించడానికి ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు మీ గ్రామాలలో దరఖాస్తులు స్వీకరిస్తారు ఇట్టి భూ సమస్యల పరిష్కారాన్ని రైతులు గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు

**గ్రామాల వారిగా జరిగే సదస్సుల వివరాలు**

3 తారీకు మొదటిరోజు మాల సోమవారం . యాచారం .4 తారీకు. నూర్లపూర్. సుల్తాన్ పూర్ 5 తారీకు. తొరుమామిడి. బొప్పు నారం .6 తారీకు. మంగ్రాజ్ పల్లి. రొంపల్లి. 9 తారీకు బంటారం వారం. నాగారం .10 తారీకు మద్వాపూర్. సల్బత్తాపూర్. మండలంలోని భూభారతి రెవెన్యూ సదస్సును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని మా రెవిన్యూ సిబ్బందికి గ్రామ ప్రజలు నాయకులు సహకరించి నీ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

# తెలంగాణ త్యాగాల పుట్టినిల్లూ ...

## ఉద్యోగుల పాత్ర అపారమన్న బి. రవి ప్రకాష్

### రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన టీఎన్జీవోలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( జూన్,2):** తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్ సమీపంలోని టీఎన్‌జీఓ'స్ భవనంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జేఏసీ చైర్మన్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీఎన్‌జీఓ యూనియన్ అధ్యక్షుడు బి. రవి ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రం అనేది త్యాగాలపై నిర్మితమైనది. ప్రజల ఆశయాలు, ఆకాంక్షల ఫలితమే ఈ రాష్ట్రం. ఈ అవతరణ దినోత్సవం గతాన్ని గుర్తుచేస్తూ, భవిష్యత్తుపై మన నిబద్ధతను మరింత బలపరిచే సందర్భం. పారదర్శకత, సమర్థతతో ప్రజాసేవ చేయడం ఉద్యోగుల ధర్మం. టీఎన్‌జీఓ'స్ యూనియన్ ఉద్యోగుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తపనతో ముందుంటుంది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర అనన్యసామాన్యమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భోగి భరత్ కుమార్, కోశాధికారి శేషసాయి గిరికాంత్, మేడ్చల్ యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ యూనిట్ అధ్యక్షురాలు నజీమా, కార్యదర్శి సత్యజ్యోతి, మల్కాజిగిరి యూనిట్ కార్యదర్శి అరుణతో పాటు పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.




## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దోమ మండల తహసిల్దార్

### గోవిందమ్మను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దోమ మేజర్ న్యూస్ (జూన్02):** దోమ మండల తహసిల్దార్గా గోవిందమ్మ పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన పురుషోత్తం సాధారణ బదిలీల్లో భాగంగా మర్పల్లి వెళ్లగా ఆర్డిఓ ఆఫీస్‌లో డిఏఓగా పనిచేసిన గోవిందమ్మ దోమ తాహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సంమంచినారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా ఉంటూ ఏమైనా సమస్యలుఉంటే పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ఉప తాహశీల్దార్ నర్సింలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, రమేష్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి

- తెలంగాణ కల సహకారమైన వేళ
- "రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ మల్లేశం



**పూడుర్ మెజర్ న్యూస్ (జూన్ 2):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను మరువద్దని మాజీ ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రామచందర్ బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మల్లేశం మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో ఉండేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అమరుల ఆశయ సాధన కోసం అందరూ కలిసి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయి స్ అహ్మద్ ఖాన్, నాయకులు వెంకటయ్య,సిహెచ్ నరసింహ,లక్కం సత్యనా రాయణ, శ్రీనివాస్ గౌడ్,సతీష్ పంతులు, మహబూబ్ అలీ,వర్కింగ్ ప్రెసిడెం ట్ పరిశ్వర్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్,బాలయ్య, శ్రీనివాస్ యాదవ్,రవి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- సీఎం రేవంత్ రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
- సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి



**పూడుర్ మేజర్ (న్యూస్ 02):** అమరుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం నందు సొసైటీ డైరెక్టర్లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు.కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధించిందని అన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో ఖలీల్,ఏవో తులసిరామ్, డైరెక్టర్లు నరసింహారెడ్డి,శ్రీశైలం గౌడ్,వెంకటయ్య,నాయకులు శ్యాంసుందర్ రెడ్డి,యూత్ ప్రెసిడెంట్ సురేందర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ★జాతీయ పతాకావిష్కరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు











కందుకూరు, మేజర్‌న్యూస్(జూన్ 02): తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలను సోమవారం వైభవంగా నిర్వహించారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలో జాతీయ పతాకం ఆవిష్కరించారు.ఆర్డీవో కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తాహాసీల్దార్ కార్యాలయంలో తాహాసీల్దార్ కె.గోపాల్,జాతీయ జెండా ఆవిష్కరించారు.నయాబ్ తహసీల్దార్ శేఖర్, ఆర్ఐలు శ్రీకాంత్,గిరి,సీనియర్ అసిస్టెంట్ సురేందర్,సిబ్బంది పాల్గొన్నారు.

★ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,సంఘం సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ పురస్కరించుకుని జాతీయ పతాకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, హెచ్‌డిసీసీబి డైరెక్టర్ పొట్టి ఆనంద్, నర్ల నర్సింహ, సత్తినేని వెంట్రామ్‌రెడ్డి,సాధ పాండురంగారెడ్డి, చంద్రు నాయక్, తాహసీల్దార్ గోపాల్,ఎంపిడీవో సరిత, డిప్యూటి తహసీల్దార్ శేఖర్, నాయకులు మన్నె జయేందర్, సురసాని రాజశేఖర్‌రెడ్డి, తాంద్ర ఇందిర దేవేందర్, సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి,

★తాహసీల్దార్ కార్యాలయంలో జగదీశ్వర్‌రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూడీ తహసీల్దార్ శేఖర్, సీనియర్ అసిస్టెంట్, ఆర్ ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

★ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సరిత రాష్ట్రావతరను పురస్కరించుకుని జాతాయ పతాకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సూపరిండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

★కొత్తూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి ఈశ్వరి జాతీయ పతాకం ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జాకేరా, అంగన్‌వాడీ టీచర్ గోవిందమ్మ,రూప, నాయకులు కర్నాటి బాబు గౌడ్, పెరుమల్ల శేఖర్, మీగడ యాదగిరి, పగిడి పాల యాదగిరి, మైసయ్య, శంగర్,పీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశా కె.అరుణ, బిల్‌కలెక్టర్ కర్నాటి రాజేష్, సామాజిక గ్రంథాలయ చైర్మన్ టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

★కొత్తగూడ గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి జాతీయ జండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా సౌడపు జ్యోతి లక్ష్మీపతికి ఇందిరమ్మ ఇళ్లు ప్రొసిడింగ్ అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, సౌడపు శేఖర్ గౌడ్, ఎండి.ఖదీర్, హనుమంత్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమ్మరి కృష్ణ, బొక్క దేవేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి,శంకర్ గౌడ్, బొక్క రాజశేఖర్‌రెడ్డి, సురేష్ గౌడ్, మల్లేష్, రామ చంద్రారెడ్డి, అంగన్వాడీ టీచర్ సరస్వతి, ఆశా వర్కర్ అనిత గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

★గుమ్మడవెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఆవిర్భా దినోత్సవం పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ మాట్లాడుతూ..... తెలంగాణ అమరవీరుల త్యాగం వలన మనకు రాష్ట్రం సాకారమైనదని అన్నారు. వారి ఆశయాలను సాకారం చేస్తూ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుకోవాలన్సిన అవసరం ఎంతైన ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మస్కు బాబు, నాయకులు ఉండేల బాబురావు, మాజీ వార్డు సభ్యులు ఏకుల మల్లేష్, ఉపాధ్యాయులు శ్రీకాంత్, విజయదుర్గ, రాధిక, భరత్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ శ్రీకాంత, జాహంగీర్ బీ, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన యువకుడు పుష్కరిణిలో మృతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 2) : అదృశ్యమైన యువకుడు చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయం పుష్కరిణిలో శవమై కనిపించాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్లలోని భగత్‌సింగ్ నగర్ కాలనీకి చెందిన రఘు(26)ఆర్టీసీ కార్గోలో నిత్య కార్మికుడిగా పని చేస్తున్నాడు. ప్రతిరోజు ఉదయం పనికి వెళ్లి సాయంత్రానికి ఇంటికి వచ్చేవాడు. శనివారం ఉదయం ఎప్పటి మాదిరిగానే ఇంటి నుంచి వెళ్లి సాయంత్రానికి ఇంటికి రాలేదు. అనుమానం వచ్చిన అక్క రమాదేవి చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టారు. సోమవారం సాయంత్రం చేవెళ్ల వెంకటేశ్వరస్వామి దేవాలయం పుష్కరిణిలో విగతజీవిగా కనిపించాడు. అటువైపు వెళుతున్న వారు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలంకు చేరుకుని అదృశ్యమైన రఘుగా గుర్తించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు.

## మునిసిపాలిటీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 02) మునిసిపాలిటీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం మున్సిపాలిటీలో కమిషనర్ శంకర్ ఆధ్వర్యంలో ర్యాలీని ఏర్పాటు చేశారు. ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఒక మార్పు - అభివృద్ధికి మలుపు నినాదంతో పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, ఆర్థికవృద్ధి, మెడికల్ క్యాంపు లు వనమహోత్సవం, భూవన్ యాప్ లో అసైన్మెంట్ కానీ ఆస్తులను అప్డేట్ చేయడం, ఆన్లైన్ కానీ టాప్స్ ని ఆన్ లైన్ చేయడం వంటి వాటి పరిష్కారం కై తలపెట్టిన 100 రోజుల ప్రణాళిక లో భాగమైన ర్యాలీ ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించడం జరిగిందని కమిషనర్ తెలిపారు . ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి శ్రీశైలం, హైదరాబాద్ జాతీయ రహదారి సర్కిల్ వరకు సాగి... మానవ హారంగా ఏర్పడి కమిషనర్ శంకర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బడంగ్ పేట్ లార్డ్స్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం




బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 02): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బడంగ్ పేట్ లార్డ్స్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. తెలంగాణ తొలి విడత ఉద్యమం నుండి మలి విడత వరకు జరిగి దానివల్ల సాధించినటువంటి విజయాలు, ముల్కీ నిర్ణయాలు, జెంటిల్మెన్ అగ్రిమెంట్ ఇలాంటి వాటిని ఉపాధ్యాయులు వివరంగా విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో జరిగిన పరిణామాలు తెలంగాణ ఆవిర్భావించిన తరువాత జరిగినటువంటి అభివృద్ధి కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మిషన్ భగీరథ వరకు 24 గంటల కరెంటు రైతులకు ఉచిత విద్యుత్తు రైతుబంధు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్,పాఠశాల ప్రిన్సిపల్ రామిడి సంతోష్, భానూరి శ్రీనివాస్ రెడ్డి ఇన్చార్జి రేఖా సాగర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో బలిదానాల ఫలితమే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

### మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 02):సుదీర్ఘ పోరాటం, అలుపెరుగని ఉద్యమం, ఎందరో బలిదానాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రంగనాయకుల కాలనీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులకు సీట్లు పంచి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎందరో బలిదానాలు, త్యాగాలతో, అలుపెరుగని పోరాటంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ చూపిన ఉద్యమ స్ఫూర్తి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. స్వరాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచింది అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులను స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 02) సింగల్ విండో కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాతిపిత కెసిఆర్ గత పది సంవత్సరాలలో రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగ ఫలితం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం వెంకటరెడ్డి, ఆమనగల్ సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, దోల్యానాయక్, శ్రీపాల్, సేవ్య నాయక్, రమేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు శోభ, సీఈఓ దేవేందర్, సింగల్ విండో సిబ్బంది అల్లాజీ, పద్మాకర్, మహేష్, రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు : తాసిల్దార్ శ్రీనివాస్

**కోటపల్లి మేజర్ న్యూస్ (జూన్ 02):**
భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోటపల్లి తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో ఎంతోకాలంగా తిష్ట వేసిన భూ సమస్యల ను పరిష్కరించేందుకే గ్రామాలలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 3 జూన్ 2025 మంగళవారం అన్న సాగర్ (దర్యాపూర్ ) కి సంబంధించి గ్రామపంచాయతీ భవనం వద్ద డిప్యూటీ తాసిల్దార్ యూనోస్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు దరఖాస్తు ల ను స్వీకరించడం జరుగుతుందన్నారు. 4న ఇందోల్, 5న ఓగులాపూర్, 6 న కోటపల్లి, 9 న కొత్తపల్లి, 10 న రాంపూర్, 11 న కంకణాలపల్లి, 12 న మల్ శేట్టి పల్లి తండా, 13 న జిన్నారం, 16 న బార్వాద్, 17 న మోత్కూపల్లి, 18 న ఏనికే పల్లి, 19 న నాగసన్ పల్లి, 20 బీరోల్, 21 న కరీంపూర్, 23 న మన్నాపూర్ ( ఎన్నారం), 23 న ఎన్నారం ఈ గ్రామాలలోని సంబంధిత పంచాయతీ భవనంలో ఈ సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో ఇవ్వడం ద్వారా సమస్యలను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు.



# కోటిపల్లి మండల కేంద్రంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

- **టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్**

**కోట్ పల్లి మేజర్ న్యూస్ ( జూన్ 02 ):**
కోటపల్లి మండల కేంద్రంలో సోమవారం బస్టాండ్ ఆవరణలో టిఆర్ఎస్ నాయకులు జెండాను ఆవిష్క రించి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను టిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కర ణ చేసి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... ఎంతోమంది అమరుల త్యాగాల ఫలితంగా సుదీర్ఘ కాల పోరాటంతో వచ్చిన తెలంగాణను ఈరోజు స్మరించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో కొత్త కొత్త పథకాలతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండి సుఖశాంతులను అనుభవించార ని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు మాజీ మండల సర్పంచులసంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ , జనరల్ సెక్రెటరీ హుస్సేన్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉప్పరి మహేందర్, మాజీ వైస్ చైర్మన్ దశరథ్ గౌడ్, హిందువులు మాజీ సర్పంచ్ రామచందర్, యూత్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, మైనార్టీ ప్రెసిడెంట్ మస్తాన్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ బాబు నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, నాయకులు సాదాత్ పటేల్, యాకూబ్, పెంటయ్య, నర్సింలు, దేవదాస్, మొగులయ్య, ఫక్రుద్దీన్, రషీద్,బిచ్చయ్య, బాలేష్, పెంటయ్య, ఫైజోద్దీన్, సదానంద్, వీరేశం, పురుషోత్తం, టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి పెద్దేముల్ మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు

**– తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్**

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 02)॰
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన భూ భాతరతి చట్టం పై అవగాహణ కల్పించేందుకు ఈ నెల 3 (మంగళవారం) నేటి నుండి పెద్దేముల్ మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించటం జరుగుతుందని పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు .మండలంలో రెండు ప్రత్యేక బృందాలు నిర్వహించి సదస్సులు నిర్వహించటం జరుగుతుందన్నారు.తహసీల్ధార్ వెంకటేష్‌ప్రసాద్ అద్వర్యంలో 3న – అడ్కిచెర్ల , 4న – ఆత్కూర్, 5న – గాజీపూర్, 6న – గొట్లపల్లి, 9న – ఇందూరు, 10న – దుగ్గాపూర్, 11న – గోపాల్‌పూర్, 12న – హన్మాపూర్, 13న – పాషాపూర్, 16 న – పెద్దేముల్, 17న – రెగోండి, 18 న – తింసాన్‌పల్లి, 19న – రుక్మాపూర్, 29న – తట్టెపల్లి గ్రామాలల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతుందన్నారు. అదే విదంగా డిప్యూటి తహసిల్ధార్ శ్రీనివాస్ అధ్వర్యంలో 3న –బుద్దారం,4న– జనగాం, 5న– గిర్మాపూర్, 6న –మంబాపూర్, 9న– నాగులపల్లి, 10న– ఖాణాపూర్, 11న– కందనెల్లి, 12న – కొండాపూర్, 13న– మదనంతపూర్, 16న– మన్‌సాన్‌పల్లి, 17న– మారేపల్లి, 18న– రాంచెంద్రాపూర్,19న– రాంపూర్, 20న– బైరాంపల్లి గ్రామాలల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించటం జరుగుతుందన్నారు.భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సుల్లో పాల్గోని పిర్యాదులు చేసుకోని సమస్యలు పరిష్కరించు కోవాలని అధికారులు తెలియచేశారు.




# పీర్జాదిగూడలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **ఉద్యమ నేత కేసిఆర్, త్యాగధనుల ఫలితంగానే తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించింది**
- **పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**

**మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్ 02**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీకార్యాలయంలో జాతీయ జెండాను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ జెండాను ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు.

అదేవిధంగా తెలంగాణ అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి విగ్రహాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది,నాయకులుతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ అమర వీరుల త్యాగం ఉద్యమ నేత కేసిఆర్ అకుంఠిత దీక్ష సాహసం ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటికీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మల, ప్రభు,సతీష్,శంకర్ గౌడ్,కిరణ్,సావిత్రి, సరస్వతి,వాణి, కళ్యాణి, సరిత, తదితరులు పాల్గొన్నారు.





## ప్రశంసా పత్రాలు అందుకున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (జూన్ 02):**
12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల లో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు, సిబ్బందికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య విభాగంలో ఉత్తమ జిల్లా స్థాయి అధికారిగా డాక్టర్ వై వెంకట రమణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రశంస పత్రం అందుకున్నారు. అదేవిదంగా డాక్టర్ రవీంద్ర యాదవ్ డిప్యూటీ DMHO ఉత్తమ ప్రోగ్రాం అధికారిగా, డాక్టర్ బిబి జానీ ఉత్తమ వైద్యాధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. స్పీకర్, గౌరవ ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ స్టాల్ ను సందర్శించి అభినందించారు. అనంతరం ఆదివాసీల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమమైన జన్ మన్ పథకం కింద సంచార వైద్యశాల అంబులెన్స్‌ను ప్రారంభించారు.





## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



కొడంగల్, మేజర్ న్యూస్ జూన్ 2): కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ సయ్యద్ అంజద్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఏ ఈ ఓ, మాజీ ఉప సర్పంచ్ మొగులయ్య, మాజీ ఎంపీటీసీ బుగ్గప్ప, నాయకులు జనార్దన్, హనుమంతు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి భూ భారతి రెవిన్యూ సదస్సులు

## తహసీల్దార్ బీ.విజయ్ కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 2):
ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులను ఈ నెల 3 నుంచి 13 వరకు కొడంగల్ మండలం లో నిర్వహించనున్నట్లు తహసిల్దార్ బీ.విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 18 రెవిన్యూ గ్రామాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు భూభారతి సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నా రు. ఈ నెల 3న అంగడి రైచూర్, అన్నారం, 4న టేకుల్ ల్ కోడ్, ఉప్పర్ పల్లి, 5న రుద్రారం, నాగారం, 6న అప్పాయి పల్లి, ఉడిమేశ్వరం, 9న ఇందనూర్, కస్తూరు పల్లి, 10న రావులపల్లి, పెద్ద నందిగామ, 11న ప్యాలమద్ది, చిన్న నందిగామ, 12న చిట్లపల్లి, గండ్లెపల్లి, 13న కొడంగల్, పర్సాపూర్ గ్రామాల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# జల్ పల్లి కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

★మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు 100 రోజుల ప్రణాళిక అవగాహన ర్యాలీ

★ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ప్రతిజ్ఞ






జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 02):జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, మున్సిపల్ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి జల్ పల్లి గ్రామం అంబేద్కర్ విగ్రహం వరకు మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, సిబ్బందితో కలిసి కమిషనర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అందులో భాగంగా జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 100 రోజుల ప్రణాళికలో పాలుపంచుకుంటున్నామని, (ఒక మార్పు అభివృద్ధికి మలుపు) అనే నినాదంతో పట్టణంలో ఎంచుకున్న పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వృద్ధి, వనమహోత్సవంతో పాటు మెప్మా చేపట్టే కార్యక్రమాలలో భాగస్వామ్యం పంచుకుంటామని, మనసా, వాచా, కర్మణా తమ వంతుగా మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడతామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యూసుఫ్ పటేల్, జల్ పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పందెం కొండల్ యాదవ్, దస్తగిరి, శంషుద్దీన్, హసన్ ఉస్మాన్ ఖాద్రి, యాహియా, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా తెలంగాణ ఆవీర్భావ దినోత్సవ వేడుకలు

★ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతిల ఎదుట జెండాలను ఎగురవేసిన ప్రత్యేక అధికారులు పంచాయతి కార్యదర్శులు

★కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటాలకు ఘన నివాళులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 02): మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల పాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతిలలో సోమవారం తెలంగాణ రాష్ర ఆవీర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మాడ్గుల మండల పరిషత్ ఎదుట సూపరింటెండెంట్ మహాలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్, ఉద్యోగులతో కలిసి తహసీల్దార్ వినయ్‌సాగర్, పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్.ఐలు నాగరాజుగౌడ్, రాఘవేందర్‌లతో కలిసి సి.ఐ వేణుగోపాల్‌రావు, విజయడైరీ ఎదుట స్థానిక నాయకులతో కలిసి విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేయగా కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ఎదుట ప్రత్యేక అధికారిణి రేఖ, సింగిల్‌విండో ఎదుట బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, మాజీ వార్డుసభ్యులు జల్లెల రమేష్‌యాదవ్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి జాతీయ జెండాలను ఎగురవేసి వందన సమర్పణ చేశారు.వివిధ ప్రభుత్వశాఖల కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు, అదేవిధంగా మండలంలోని గ్రామపంచాయతిలలో ఆయా జి.పిల ప్రత్యేక అధికారులు, పంచాయతి కార్యదర్శులు, స్థానిక నాయకులతో కలిసి జెండాలను ఎగురవేసి వందనసమర్పణగావించారు. ఈ సందర్భంగా మాడ్గుల గ్రామపంచాయతి కూడిలి వద్ద బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డి, ఆర్కపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, అవురుపల్లి మాజీ ఎంపిటిసి గౌని లాలయ్యగౌడ్, మాడ్గుల మాజీ వార్డుసభ్యులు జల్లెల రమేష్‌యాదవ్, నాగిల్ల రైతుసమన్వయసమితి మాజీ అధ్యక్షులు పాలకూర్ల రాజుగౌడ్, సుద్ధపల్లి మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకులతో కలిసి తెలంగాణ జెండాను ఎగురవేసి తెలంగాణ తల్లి పూర్వపు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కొత్త బ్రాహ్మణపల్లి రైతువేదిక వద్ద, గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట మాజీ సర్పంచ్ బొమ్ము మంగ మ్మనాగయ్య, పంచాయతి కార్యదర్శి సాయి, స్థానికులతో కలిసి మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి జాతీయ జెండాకు వందనసమర్పణగావించి తెలంగాణతల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవీర్భావ దినోత్సవ వేడుకల్లో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# తుక్కుగూడలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా ర్యాలీ



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్2): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం తుక్కుగూడ పురపాలక సంఘం కార్యాలయంలో ప్రత్యేక అధికారి బోనగిరి శ్రీనివాస్ ఆధ్వర్యం జాతీయ పతకావిష్కరణ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక జెండా ఉపి కార్యక్రమం ప్రారంభించారు. 100 రోజుల ప్రణాళిక లో భాగంగా లో పురపాలక సంఘ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు, ఎస్‌హెచ్‌జి సభ్యులు, పట్టణ ప్రజలతో ర్యాలి నిర్వహించారు.అనంతరం 100 రోజుల ప్రణాళిక లో భాగంగా ప్రతిజ్ఞ ఒక మార్పు- అభివృద్ధికి మలుపు' అనే నినాదంతో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వృద్ధి, తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా పురపాలక సంఘ ఆటో లకు అందించడం, బహిరంగంగా మల మూత్ర విసర్జన చేయకుండా పబ్లిక్ టాయిలెట్స్ వాడటం, వన మహోత్సవం లో భాగంగా చెట్లు నాటుటకు ప్రతిజ్ఞచేశారు. తుక్కుగూడ పురపాలక సంఘం పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ప్రత్యేక అధికారి, కమిషనర్ బహుమతులు అందజేశారు. .ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ బరిగెల హేమలత,మాజీ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్, మాజీ వైస్ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్లు శివకుమార్‌గౌడ్, రవినాయక్,రాజు ముదిరాజ్ మేనేజర్ పర్వతాలు, ఆర్‌ఓ సౌమిక్ కుమార్, ఏ ఈ గుణాకర్ , టిపిఎస్ వెంకట్ రఘునాథ్ , అకౌంటేంట్ సుహాసిని సీనియర్ అసిస్టెంట్‌లు మల్లేష్,స్ఫూర్తి , వార్డు అధికారులు, బిల్ కలెక్టర్స్, సానిటేషన్ జవాన్స్ , పురపాలక సిబ్బంది, రాజకీయ నాయకులు, ప్రజాప్రతి నిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధించిన ధీరుడు కేసీఆర్

**–పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన బీఆర్ఎస్ నాయకులు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 2) : కేసీఆర్ ప్రాణాలను పణ్ణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించిన ధీరుడని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు, చేవెళ్ల మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేవెళ్లలో నాయకులతో కలిసి జాతీయ జెండా, బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... 60ఏళ్ల ఆకాంక్ష, అద్భుతమైన పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. కేసీఆర్ సచ్చుడో.... తెలంగాణ వచ్చుడో.... తెలిపోవాలనే మొండి పట్టుదలతో అమరణ దీక్ష చేపట్టి ప్రాణాలను పణ్ణంగా పెట్టి రాష్ట్రం సాధించారని తెలిపారు. ఎంతోమంది అమరుల త్యాగఫలితంగా రాష్ట్రం ఏర్పాడిందన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ ప్రజల బతుకులు మారాలంటే మళ్లి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సైలు శిరీష, శిరీష, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, మాజీ సర్పంచులు శివారెడ్డి, ఊరడి నర్సింలు,నరహరిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, నాయకులు గోనె కరుణాకర్‌రెడ్డి, దండు సత్తి, ఎల్లయ్య, వెంకటయ్య, భాస్కర్, ఉపేందర్‌రెడ్డి, రవికుమార్, రాజు,అసిఫ్, పృథ్వీ, సుదర్శన్, ఊరడి రాంప్రసాద్, మాజీ డైరెక్టర్లు అబ్దుల్ గని, వెంకటేష్‌ముదిరాజ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## మాడ్గుల కెజిబివిలో ఇంటర్ ప్రథమ సంవత్సరానికి అడ్మిషన్లు

**– కెజిబివి ప్రత్యేకాధికారిణి రేఖ**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 02): మాడ్గుల మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఈ విద్యాసంవత్సరం నుండి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించినట్లు కెజిబివి ప్రత్యేక అధికారిణి రేఖ తెలిపారు. పదవతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీలు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపిసి, బిపిసి గ్రూపులలో ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. ఈమేరకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర అడ్మిషన్ల గురించి కెజిబివి ప్రత్యేక అధికారిణి రేఖ సోమవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. కెజిబివిలో ఇంటర్ ప్రథమ సంవత్సరానికి అడ్మిషన్లు పందిన బాలికలకు ఉచిత వసతితో పాటు విద్యాబోధన గావించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థినీలు సద్వినీయోగం చేసుకోవాలని ప్రత్యేక అధికారిణి రేఖ కోరారు.

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరకాస్తులు బుట్టదాఖలు చేయోద్దు

**– కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 02): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవీర్భావ అనంతరం తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రవేశపెట్టిన ధరణితో వందలాది మంది రైతులు భూసమస్యలతో సతమతమై నేటికి వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టాన్ని అమలులోకి తెచ్చినట్లు మాడ్గుల మండలం కలకొండ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు గౌర్రె రవీందర్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వహాయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రైతులు ఇచ్చిన దరకాస్తులు చాలవరకు పరిష్కారానికి నోచుకోక బుట్టదాఖలైనట్లు, కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 3నుండి ప్రారంభిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో రైతుల సమస్యలకు పరిష్కారం చూపేలా అధికారులు ప్రత్యేకచొరవ చూపాలని కోరారు. ఈ మేరకు మంగళవారం నుండి మాడ్గుల మండలంలో ప్రారంభమవుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులను సంబంధితశాఖల అధికారులు సమర్ధవంతంగా నిర్వహించి రైతుల నుండి వచ్చిన దరకాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం చేయాలే తప్ప తూతూమంత్రంగా సదస్సులు నిర్వహించి రైతుల దరకాస్తులను బుట్టదాఖలు చేయోద్దని రవీందర్‌రెడ్డి కోరారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి



**దోమ మేజర్ న్యూస్ (జూన్ 02):**దోమ మండల పరిధిలోని గుండాల గ్రామానికి గత కొన్ని రోజులుగా విద్యుత్ అంతరాయం కొనసాగుతుంది. ఈ విషయమై దోమ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల రామ చంద్ర రెడ్డి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి 24 గంటల విద్యుత్తు లైను సంబంధించిన పనులను వెంటనే చేయాలని ఎస్ ఈ కి లెటర్ ద్వారా తెలియజేయడం జరిగింది.

## ఉరి వేసుకొని యువకుడు మృతి..



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 02):** ఉరి వేసుకొని యువకుడు మృతి చెందిన ఘటన కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన ఎముకంటి నరసింహులు (26) కల్లుగీత కార్మికుడు మే 31న ఇంట్లో నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదు దీంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, తెలిసిన వాళ్ళ దగ్గర అడిగిన ఆచూకీ లభించకపోవడంతో ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు కింద ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఆచూకీ కోసం వెతుకుతుండగా ఇప్పాయిపల్లి చెరువు కట్ట కింద ఉరి వేసుకుని మృతి చెందినట్లు గుర్తించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని చెప్పారు.

### ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శి

## ప్రశంస పత్రం అందుకున్న రాజిరెడ్డి



చౌడాపూర్,మేజర్ న్యూస్ (జూన్ 02 ):
వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని చౌడాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న రాజిరెడ్డి గ్రామ అభివృద్ధిలో భాగంగా పనితీరును,గ్రామంలోని స్వచ్ఛత గుర్తించి ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉత్తమ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశంస పత్రాన్ని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదగా రాజిరెడ్డికి అందివ్వడం జరిగింది.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



దోమ మేజర్ న్యూస్ ( జూన్ 02)
సోమవారంనాడు దోమ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ , తహశీల్దార్, ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్, మహిళా సమైక్య భవన ప్రాంగణంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, లైబ్రరీ ప్రాంగణంలో, మండల విద్యా వనరులప్రాంగణంలోప్రభుత్వ కార్యాలయలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసి, అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శ

### పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



దోమ మేజర్ న్యూస్ (జూన్ 02):
ఆడుకుంటూ వెళ్తూ గ్రామ సమీపంలోని స్టోరేజి గుంతలో ఇద్దరూ బాలురు మృతి చెందిన ఘటన తెలిసిందే.దోమ మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన గొల్ల అనిత,ఇశ్వయ్యల కుమారుడు మహేష్ (11) కుక్కలి పద్మమ్మ, వెంకటయ్య కుమారుడు శివతేజ్ (11) కుటుంబ సభ్యులను పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి గ్రామపెద్దలు జగత్ రెడ్డి, మాజీ పిఏసీఎస్ చేర్మెన్ ప్రభాకర్ రెడ్డితో వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, ఆంజనేయులు, సురేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఎంపీఓగా భాస్కర్ గౌడ్..



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 02):
కుల్కచర్ల మండలం పంచాయతీ కార్యదర్శి, ఇంచార్జ్ ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న భాస్కర్ గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేతులు మీదుగా ఉత్తమ ఎంపీఓ ప్రశంస పత్రాన్ని పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అవార్డులు బాధ్యతలను పెంచుతాయని అన్నారు. రానున్న రోజుల్లో మండలాన్ని వరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

## పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వా లక్ష్యం

### ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 02):పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం చెరువు మండలి తండా పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,మాజీ ఎంపిటిసి ఆనందం, మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జలీల్, శివానందం, మొగులయ్య, జర్పుల రవి, శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 02):**
ఘట్‌కేసర్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆ పార్టీ శ్రేణులతో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ జెండా, బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 02):**కుల్కచర్ల మండల వ్యాప్తంగా సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు అధికారులు, రాజకీయ నాయకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాలలో టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం..

### పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి హెప్సిబా

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 02):**
కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాలలో అర్హులైన అభ్యర్థుల నుండి టీచింగ్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి హెప్సిబా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... టీజీటీ మ్యాథ్స్, హిందీ, పిజిటి తెలుగు, ఇంగ్లీష్ బోధించుటకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 10 వరకు పాఠశాలలో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 9440420045 నంబర్ ను సంప్రదించాలన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం..

### ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నరసింహులు



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 02):**
నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నరసింహులు అన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు (25) మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నరసింహులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంతేక్రియల నిమిత్తం రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాధ్యత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాములు, బుడ్డయ్య, వెంకట్రాములు, నరేష్, కిష్టయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య..

### ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 02):**
ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ... విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలనే చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం ఇలా అనేక రకాలైన సదుపాయాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మహేష్, రమేష్, శైలజ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా కాంగ్రెస్ ప్రజాపాలన : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 02) బిఆర్ఎస్ ఆర్థిక విధ్వంసాన్ని అధిగమిస్తూ రాష్ట్ర పునర్ నిర్మాణం దిశగా కాంగ్రెస్ ప్రజాపాలన సాగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆమనగల్లు పట్టణ కేంద్రాల్లో ఆయన జాతీయ జెండాలను ఆవిష్కరించి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ .అమరవీరులు, సోనియాగాంధీ త్యాగంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిదని నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరిన సుదినం అని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ కు నష్టం వాటిల్లుతుందని తెలిసినా సోనియాగాంధీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని చెప్పారు. ప్రజా పాలనలో దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతామని తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని వివిధ కాలనీలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇండ్లకు భూమి పూజ చేశారు . కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ గీత నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జగన్, నాయక్, మంగ్లీ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రా నగర్ లో ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:3): మండల పరిధిలోని ఇంద్రా నగర్ (గా వ ం వ ం ం లో సోమవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ చేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లు అని ఆయన అన్నారు. మన ఎమ్మెల్యే శంకర్ ఆదేశాల మేరకు మండల పార్టీ నాయకు ల తో రాజు ఆధ్వర్యములో ఇళ్లకు శంకుస్థాపనలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో గ్రామ పెద్దలు మైనార్టీ నాయకుడు మైనోధిన్. కుమ్మరి నర్సింలు. మధునాల యాదయ్య. గద్దె శేకర్. తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణలో ఇందిరమ్మ ప్రజారాజ్యం కొనసాగుతోంది

## - మండల కాంగ్రెస్ ఆదివాసి కాంగ్రెస్ అధ్యక్షులు లాలునాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 02): నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష, ఆత్మబలిదానాలను గుర్తించి ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ అధినేత్రి, అప్పటి యూపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీకే దక్కుతుందని మాడ్గుల మండల ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షులు జఠావత్ లాలునాయక్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణలో ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజారాజ్యం కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం కాంగ్రెస్ ఎస్టీసెల్ సీనియర్ నేతలు నేనావత్ బాలునాయక్, నేనావత్ హరిలాల్‌నాయక్, పడమటితాండ కాంగ్రెస్ నాయకులు జఠావత్ శర్మనాయక్, చెట్లగుట్టతాండ కాంగ్రెస్ నాయకులు నేనావత్ రవినాయక్, జంగవాల్యతాండ నాయకులు ఎన్. రవి తదితరులతో కలిసి లాలునాయక్ మాడ్గుల మండల కేంద్రంలో తెలంగాణ తల్లి చిత్రపటంతో పాటు దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబాపూలె విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ప్రధాత సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ తాండలకు చెందిన కాంగ్రెస్ ఎస్టీసెల్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ పోరాట ఫలితమే తెలంగాణ స్వరాష్ట్రము



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:3): మండల కేంద్రము లోని పోలీస్ స్టేషన్ లో ఉదయం 7. గంటలకే స్థానిక ఎస్. ఐ . విజయ్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం స్థానిక ఎం పి డి ఓ కార్యాలయంలో ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎం అర్ ఓ. జగదీశ్వర్. జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. గుట్ట ము పల్లి లో నీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విఠల్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. మండల పరిధిలోని చింతకుంట తండా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రేణుక. స్వాతి. గ్రామ పంచాయతీ కార్యదర్శి డి. యాదయ్య. విద్యార్థి సంగ ఏ ఐ ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయకర్యధర్శి ఆ కష్ నాయక్ , అంగన్వాడి టీచర్లు, వసంత, అంజలి, నాయకులు కుమార్, పాండు, రాంచరణ్, బాలు, విశాల్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు : పామేన భీమ్ భరత్




షాబాద్ మేజర్ న్యూస్ ( జూన్ 02 ) : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం షాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎ . ం న ం గా నిర్వహించారు.జాతీయ జెండా ఎగురవేసి, వందనం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు.అనంతరం భీమ్ భరత్ ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న సర్దారనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి ,షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్ ,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ రామ్ రెడ్డి,నర్సిములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు చెన్నయ్య , పామేనా నర్సిములు ,డీసీసీ జనరల్ సెక్రటరీ పామేనా భార్గవ్ రామ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట రెడ్డి ,చేవెళ్ల షాబాద్ మండల మహిళా అధ్యక్షురాలు స్వరూప,బుచ్చయ్య, కుమ్మరిగూడ యాదయ్య, యాదగిరి,వేణు గోపాల్ , మద్దూరి మల్లేష్ ,సుభాష్ ,సత్యం, అస్మాత్ ,షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పానుగంటి సురేందర్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, బాలకృష్ణ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ లు హరికృష్ణ రెడ్డి, జగదీశ్ , నందు , ఎంపీటీసీ అశోక్ , రంగా రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సంజయ్,చేవెళ్ల నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు తొంట రాంచందర్ , బంధయ్య , మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్తర్ పాషా, బాలరాజ్ , రవి కుమార్ , ఇనాయత్ . వెంకటేష్ ,వెంకటేష్ గౌడ్, జంగయ్య ,ఇబ్రహీం, మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి- బట్టు శ్రీనివాస్



యాచారం, మేజర్ న్యూస్( జూన్ 2): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని సోమవారం రోజు మాల్ గ్రామపంచాయతీ పరిధిలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అధికారులను కోరారు. మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని చెల్లి రాజేశ్వరి దేవేందర్ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ ప్రణాళికతో అధికారులు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ... మండలం పరిధిలోని అన్ని గ్రామాల్లో అధికారులు విధిగా దగ్గరుండి పనులు జరిపించాలని, ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసి త్వరగా ప్రజలకు ఇల్లు అందించాలని కోరారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలకు సహకారం అందిస్తుందని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు పాటు పడుతుందని, అర్హులందరికీ అన్ని వసతులు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీలత, పంచాయతీ కార్యదర్శి రాజు, మండల పార్టీ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిన్నోల్ల మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ గెనమోని మాధవి గోపాల్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్, చెల్లి ప్రవీణ్ కుమార్, గొల్లపల్లి పాండు, కొప్పుల వెంకటేష్ గౌడ్, పిట్టల విజయ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ పోరాట ఫలితమే తెలంగాణ స్వరాష్ట్రము



జిల్లేడు- చౌదరి గూడెం మేజర్ న్యూస్:( జూన్:3): మండల కేంద్రము లో మాజీ సర్పంచ్ ల సంగ ప్రసిడెంట్ మిది గడ్డ బాబు రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పోరాట ఫలితమే తెలంగాణ స్వరాష్ట్ర కాంక్ష నెరవేరిందని బాబు రావు తెలిపారు. మాజీ సి ఎం కే సి ఆర్ కష్ట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ము ఏర్పాటయింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్ పి టి సి బంగారు స్వరూప రాములు, బంగారు రామచంద్రయ్య, కొండి యా దయ, మాజీ కో అప్సెన్. మెంబర్ కోనేరు నర్సింగ్ రావు, మణయ్య. మాజీ ఎం పి టి సి రాములు, సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ ధీమా గణేశ్, అజ్మారి, అక్రమ్, ఇస్మాయిల్, జాని, అన్వర్, రాములు, ఆంజనేయులు, మంగలి శేకర్. ఇంద్రా నగర్ జబ్బార్, వర్కల శివరాజ్, నర్సింలు, నవీన్ పటేల్, మల్లేష్, చరణ్, కరీం, హర్షద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవా వేడుకలు.



గండిపేట్, మేజర్ న్యూస్ ( జూన్ 02)తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నార్సింగ్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కమిషనర్ టి. కృష్ణమోహన్ రెడ్డి.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు100 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టబోయే అన్ని అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని పట్టణ అభివృద్ధికి పాటుపడతానని ప్రజా ప్రతినిధులతో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నార్సింగి పురపాలక కార్యాలయం నుండి నార్సింగి చౌరస్తా వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు, సామాజిక సేవా సంస్థల సభ్యులు మహిళా సంఘాల సభ్యులు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



వ ం హే శ్వ ర ం, మేజర్‌న్యూస్(జూన్ 2): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వం కార్యాలయలతో పాటు ప్రైవేట్ సంస్థలో అన్ని రాజకీయ పార్టీల కార్యాలయలలో సోమవారం జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు.ఎన్నో పోరాటల ఫలితంగానే రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు ,ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భవిష్యత్తు బాగుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: మహేందర్ రెడ్డి

## రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా విత్తనాల పంపిణీ ప్రారంభం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (జూన్,02):**
రైతన్నల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా. పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన నాణ్యమైన విత్తనాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో విత్తనాలను మండలాల నుంచి వచ్చిన రైతులకు అందజేశారు.
ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ...
"రైతులకు అధిక దిగుబడులు, తక్కువ పెట్టుబడులతో సాగు కోసం నాణ్యమైన విత్తనం అవసరం. విత్తనాల నాణ్యతపై ప్రభావం పడినప్పుడే దిగుబడుల్లో 10 నుంచి 15 శాతం వృద్ధి సాధ్యమవుతుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో కీలక లక్ష్యం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి డా. జి. శ్రీనివాస్, వ్యవసాయ పరిశోధన సంస్థ రాజేంద్రనగర్, వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్‌కు చెందిన ప్రొఫెసర్ డా. టీ. లావణ్య, జిల్లా నోడల్ అధికారి పాల్గొన్నారు.వారు రైతులకు విత్తనాల ఎంపిక, భద్రత, నాటే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.


కలెక్టరేట్‌లో నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తున్న మహేందర్ రెడ్డి

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు...

- **130 ప్రొసిడింగ్ కాపీల అందచేత**
- **ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్.....**

శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్02)
అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. అలియా బాద్ మున్సిపాలిటీ పరిధిలోని మంజూరు అయిన 130 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు అధికారులతో కలిసి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహులు యాదవ్ మాట్లాడుతూ......
కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తుందని, నిరుపేదల కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, లబ్ధిదారులు ప్రొసిడింగ్ కాపీలు తీసుకోవడమే కాకుండా తీసుకున్న ప్రతి ఒక్కరు సకాలంలో ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ చంద్రశేఖర్, ఎంపీడీవో మమతా బాయి, ఎంపీ ఓ వినూత్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ ఏఎంసీ డైరెక్టర్ బిక్షపతి మాజీ సర్పంచ్ వై మల్లేష్, నాయకులు సామల జస్వంత్ రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీ అందజేస్తున్న
ఏఎంసీ చైర్మన్ నరసింహులు యాదవ్

# తూముకుంట మున్సిపాలిటీలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు...



100రోజుల కార్యక్రమంపై అవగాహన ర్యాలీ

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్02)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం తూముకుంట మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ఆర్. వెంకట గోపాల్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యాచరణ నేటి నుండి ప్రారంభించడం జరుగుతుందని, అందులో భాగంగా మొదటి రోజు 100 రోజుల కార్యక్రమం పై పట్టణ ప్రజలు మరియు కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మెప్మా ఆర్పిలతో సంయుక్తంగా వందరోజుల కార్యక్రమం పై అవగాహన ర్యాలీ, అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు, యువజన సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు, మెప్మా ఆర్పీలు వివిధ విభాగాల అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆడ్కిచెర్ల జనార్దన్ రెడ్డి నూతన గృహప్రవేశంలో పాల్గొన్న పలువురు నేతలు

తీర్థప్రసాదాలు అందుకున్న నేతలు



**తాండూరు మేజర్ న్యూస్(జూన్ 02):**
తాండూరు పట్టణంలోని వాల్మీకి నగర్ సల్లా గార్డెన్ పక్కలో నూతనంగా నిర్మించిన పెద్దేముల్ మండలం ఆడ్కిచెర్ల గ్రామ మాజీ సర్పంచ్ బి.జనార్దన్ రెడ్డి నూతన గృహప్రవేశానికి సోమవారం నాడు వివిధ పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారు.నూతన గృహప్రవేశం సందర్భంగా నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామివారి పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన విఠల్ రెడ్డి,రాజు గౌడ్, నర్సిరెడ్డి,వెంకట్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,నర్సి ంహులు, శ్రీనివాస్ రెడ్డి,అప్పు, శ్రీనివాస్ రెడ్డి,రమేష్,కాంగ్రెస్ పార్టీకి చెందిన కరణం పురుషోత్తంరావు,డాక్టర్ సంపత్ కుమార్,అజయ్ ప్రసాద్ తోపాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు,పలువురు జర్నలిస్టులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన కోళ్ల ఫారం పూజ కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**దోమ మేజర్ న్యూస్ (జూన్ 02):**
దోమ మండల పరిధిలోని గుండాల్ గ్రామానికి చాకలి వెంకటయ్య నూతన కోళ్ల ఫారం పూజ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పిఏసీఎస్ మాజీ చేర్మెన్ ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు జగత్ రెడ్డి, సంతోష్, ఆంజనేయులు, సురేందర్,చాకలి దస్తయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేత శ్రీనివాస్ రెడ్డి

## పలువురితో కలిసి వేడుకల్లో పాల్గొన్న బుయ్యని



**తాండూరు మేజర్ న్యూస్(జూన్ 02):**
తాండూరు పట్టణంలో సోమవారం నాడు వివిధ చోట్ల జరిగిన పలు శుభకార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్బిఓఎల్ ఫ్యాక్టరీ ఆదినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.పలువురు నేతలు,తదితరులతో కలిసి శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొన్నారు.వివిధ కార్యక్రమాల యజమానులు శ్రీనివాస్ రెడ్డి రాగానే ఆహ్వానించారు.ఈ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రభాకర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

## జూన్ 9, 10న నాంపల్లిలో నిర్వహణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూన్,02):**
తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన వర్కింగ్ జర్నలిస్టుల కోసం రెండు రోజుల శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. ఈ నెల 9, 10 తేదీలలో నాంపల్లిలోని మీడియా అకాడమీ కార్యాలయ ఆడిటోరియంలో ఈ తరగతులు జరుగనున్నట్లు అకాడమీ కార్యదర్శి వై. వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జర్నలిస్టుల నైపుణ్యాలను పెంపొందించేందుకు, సమకాలీన మీడియా పరిణామాలపై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన వివరించారు. ఆసక్తిగల వర్కింగ్ జర్నలిస్టులు జూన్ 6వ తేదీలోగా తమ పేర్లను మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో నమోదు చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమ ఫలాలు అందరికి అందాలి..

## మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి




**దోమ మేజర్ న్యూస్ (జూన్ 02)**
ఆర్థిక లాభాలతో కూడిన ప్రత్యేక తెలంగాణ వచ్చాక జరిగిన అనేక అభివృద్ధి తో పాటు ప్రతి వ్యక్తి కీ ఆశించిన ఫలాలు కూడా అందాలని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, జడ్పీటీసీ లక్ష్మయ్య లు పేర్కొన్నారు. సోమవారం దోమ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్బవ దినోత్సవం సందర్బంగా జాతీయ జెండాలను పార్టీ మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, నావాజ్ రెడ్డి, అంజిలయ్య, ఖాజా పాషా, హనుమంతు,నరేందర్ రెడ్డి,నవీన్,బుచ్చి రెడ్డి, వెంకట్ రాంలు, తదితరులతో కలిసి జెండాలను ఏగరవేశారు.